నేటి దినపత్రిక
# సూర్య
www. suryaa.com
చిత్తూరు
తిరుపతి
శుక్రవారం 15 ఆగస్టు 2025
పేజీలు 12




## పిజిఆర్ఎస్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



- రీ ఓపెన్‌కి తావు లేకుండా ఆర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.
- జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి

జిల్లా అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

3 లో



భక్తుల భద్రతే లక్ష్యంగా
## పటిష్ట ఏర్పాట్లు
టీటీడీ ఈవో జె.శ్యామలరావు

వివరాలు 3లో..






నగరిలో విజయవంతమైన అన్నదాత సుఖీభవా
## ట్రాక్టర్ ర్యాలీ

వివరాలు 3లో..




## సెల్‌ఫోన్ దొంగల అరెస్ట్..

49 సెల్ ఫోన్లు, రూ. 2,80,000 నగదు స్వాధీనం

వివరాలు 3లో..






# పట్టణంలో భారీ తిరంగా ర్యాలీ

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి : ఎమ్మెల్యే



**గూడూరు, మేజర్‌న్యూస్** గూడూరు పట్టణంలో ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ఆద్వ ర్యంలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. గురువారం ఉదయం నిర్వహించిన ర్యాలీలో శ్రీ వివేకానంద కోచింగ్ సెంటర్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ " భారతదేశం గొప్ప దేశమని ఎందరో మహ నీయులు త్యాగాలు చేస్తే స్వాతంత్రాన్ని అనుభ విస్తున్నామన్నారు. మహనీయులను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకెళ్లాల న్నారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరు తమ ఇంటి పైన జాతీయ జెండాను ఎగరయాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన రైల్వే స్టేషన్ సూపర్ ఇంటెండెంట్ వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ " భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది అన్నారు. చిన్నప్పటి నుండే విద్యార్థులలో దేశభక్తిని నింపేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న వివేకానంద కోచింగ్ సెంటర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వివేకానంద కోచింగ్ సెంటర్ మల్లికార్జున మాట్లాడుతూ " చిన్నప్పటి నుండే విద్యార్థులలో దేశభక్తి భావన పెంపొందించేందుకు మా కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇంత భారీ ర్యాలీ నిర్వహించేందుకు సహకరించిన పాఠ శాలల యాజమాన్యాలకు పాల్గొన్న ఉపాధ్యా యులకు విద్యార్థులకు ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శేఖర్ బాబు, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, నాయకులు ఇజ్రాయేల్‌కుమార్, బిల్లు చెంచురామయ్య, అబ్దుల్ రహీమ్, వెంకటేశ్వర్లురాజు, చంద్రమౌళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కోచింగ్ సెంటర్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎంఎల్‌సి మేరుగ మురళీధర్‌కి పితృ వియోగం



**గూడూరు, మేజర్‌న్యూస్** శాసనమండలి సభ్యులు గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మేరుగ మురళీధర్ తండ్రి మేరుగ ఆనందరావు స్వర్గస్తులయ్యారు. 14వ తేది ఉదయం రాపూరులోని స్వగృహంలో మృతి చెందినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు రాపూరు లోని స్వగృహం నుంచి అంతక్రియలు ప్రారంభం అవుతందన్నారు. ఎంఎల్‌సి తండ్రి మృతి పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు సంతాపం తెలియ చేస్తున్నారు.

# రోటరీచే క్రీడాకారులకు పౌష్టికాహారం



**గూడూరు, మేజర్‌న్యూస్** గూడూరు పట్టణం లోని డిఎన్ఆర్ క మ్యూనిటీ హాల్లో రోట రీ వెస్ట్ క్లబ్ ఆధ్వ ర్యంలో క్రీడాకా రులకు ఫౌష్టికాహారం అందచేశారు. గురువారం దయం డాక్టర్ లక్ష్మీ పిఎం రావు ఆర్థిక సహకారంతో క్రీడాకారులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్విరామంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి నెల క్రీడాకారులకు పౌష్టికాహారం అందజేస్తున్న దాతలు లక్ష్మి పీఎం రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు కార్యదర్శి రాఘవరెడ్డి, సనత్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వాసు గౌడ్, నాసిన నాగులు, గిరిబాబు, కోదండ రామయ్య, రవీంద్రనాథ్ రెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, డాక్టర్ నారాయణ, కృష్ణంరాజు, ఎస్ఎల్ఎన్ బాబు, పాదర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# కెవి హాస్పిటల్లో బిబిఆర్ ఫౌండేషన్ సేవలు

**గూడూరు, మేజర్‌న్యూస్** గూడూరు పట్టణంలోని బిబిఆర్ ఫౌండేషన్, ప్రజాసైన్స్ వేదిక ఆధ్వర్యంలో సం యుక్తంగా ఈనెల 17న వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్ వ్యాధులపై అవ గాహన కల్పించడమే కాకుండా తక్కువ ఖర్చుతో రీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథు లుగా గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి కె వి హాస్పిటల్ ఆవరణంలో బిపి షుగర్ వ్యాధులకు అవగాహన వైద్య శిబిరం నిర్వహిస్తామని అవకాశాన్ని గూడూరు పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాసైన్స్ వేదిక తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కెవి హాస్పిటల్ లోని చిన్నపిల్లల, పురిటి పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ త్రివిక్రమ్ రేచర్ల, కాన్పులు, గర్భకోశ వ్యాధి నిపుణులు డాక్టర్ కీర్తి నారా, జనరల్ షుగర్ వ్యాధి వైద్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ తోపాటు డాక్టర్ జీవీకే మెమోరియల్ నెల్లూరు హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎంఎస్ కే ప్రసాద్ రెడ్డిలు పాల్గొన్నారు.

# అర్బన్ హెల్త్ సెంటర్‌లో అన్ని రకాల వైద్యసేవలు

## - చైర్మన్ అబ్దుల్ రహీం



**గూడూరు, మేజర్‌న్యూస్** అర్బన్ హెల్త్ సెంటర్‌లో సమీప ప్రజలకు అవసరమైన అన్ని అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అర్బన్ హెల్త్ సెంటర్ ఛైర్మెన్ అబ్దుల్ రహీం పేర్కొన్నారు. గురువారం ఉదయం రహీం అధ్యక్షతన కమిటీ సమావేశం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు రక్తహీనత వల్ల ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి వారికీ పౌష్టికాహారం అందజేయడం. బాల్య వివాహాలు మీద అవగాహన కల్పిస్తూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని తీర్మానించారు. అర్బన్ సెంటర్లో అవసరమైన మందులు, ఇంజక్షన్లు, ల్యాబ్ లో పరికరాలను కొనుగోలు చేయాలని తీర్మానించారు. హాస్పిటల్ పరిసర ప్రాంతాలను కూడా పరిశుభ్రతను పాటించాలని దానిమీద ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని సూచించారు. ఇంకా ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్, సంబంధిత పరిధిలోని ఏఎన్ఎంలు ఆశా వర్కర్ల మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యా సంస్థలకు తొత్తులుగా పాలకులు




**గూడూరు మేజర్‌న్యూస్** కార్పొరేట్ విద్యా సంస్థలకు అనుకూలంగా ఉన్న చీకటి జీఓను రద్దు చేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో టవర్ క్లాక్ సెంటర్లో ధర్నా నిర్వహించారు. గురువారం ఉదయం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ. శశి కుమార్, జిల్లా నాయకులు సునీల్, పీడీఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సునీల్ మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థలలో విద్యార్థి సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులకు ప్రవేశం లేకుండా జీవో తీసుకురావడం దారుణమన్నారు. అంతకు ముందు చీకటి జీవో ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# తుపిలిపాలెం తీరంలో ముందస్తుగా నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ



**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండలం తూపిలిపాలెం సముద్ర తీరం వద్ద ముందస్తుగా వినాయక నిమజ్జన ఏర్పాట్లను గురువారం వాకాడు ఎస్సై నాగబాబు పర్యవేక్షణలో గూడూరు డిఎస్పి గీత, వాకాడు సీఐ హుస్సేన్ భాష పరిశీలించారు. ఈ సందర్భంగా గూడూరు డిఎస్పి గీత మాట్లాడుతూ ఈనెల 27 నుంచి వినాయక చవితి పండుగ ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహిస్తారని, వినాయక విగ్రహాలు నిమజ్జన ఏర్పాట్లు పక్కాగా చేస్తున్నామన్నారు, సముద్రం తీరాన ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకే వినాయక చవితి నిమజ్జనం కార్యక్రమం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# మత్స్యకార మహిళలకు నాచు మొక్కల పెంపకంపై శిక్షణ

**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండలం దుగరాజు పట్నం గ్రామపంచాయతీ కొండూరు పాలెం గ్రామంలో మత్స్యకార మహిళలకు సముద్రపు నాచు మొక్కల పెంపకం పై ఆచరణాత్మక శిక్షణ తరగతులను ఎఫ్డిఓ రెడ్డి నాయక్ నిర్వహించారు. గురువారం వాకాడు మండలం కొండూ రు పాలెం తుఫాన్ షెల్టర్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మత్స్య శాఖ అధికారి రెడ్డినాయక్ మాట్లాడుతూ సముద్ర తీర భూభాగంలో పైలెట్ ప్రాజెక్టు కింద సముద్రం నాచు మొక్కల పెంపకం కింద అంజలాపురం గ్రామానికి చెందిన డిఆర్డిఏ సహకారంతో ఎస్ హెచ్ జి మహిళ లబ్ధిదారులకు 50 యూనిట్లు మంజూరు అయిందని, ఈ ప్రాజెక్టు శాంక్షన్ లో భాగంగా సముద్రపు నాచు మొక్కల పెంపకంపై రెడ్డి నాయక్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, జిల్లా కోఆర్డినేటర్ జస్వంత్, సాయి సందీప్, ప్రసన్న, స్కంద మెరైన్ రవి, విలేజ్ ఫిషరీస్ సిబ్బంది, సాగర్ మిత్రలు తదితరులు ఉన్నారు.



# కోటలో టిడిపి నేతల సంబరాలు



**కోట,మేజర్ న్యూస్** 2024 ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అన్నీ సమర్థవం తంగా అమలు చేసినందు వల్లే పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో తెలుగు దేశంపార్టీ అభ్యర్థులు అఖండ మెజారిటీతో గెలు పొందారని తెలుగుదేశంపార్టీ తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ అన్నారు. గురువారం వెలువడిన పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల ఫలితాల్లో టీడీపీ అభ్యర్థుల గెలుపుపై హర్షం వ్యక్తం చేస్తూ కోట మండల టీడీపీ నాయకులు కోట పట్టణం లోని గాంధీ బొమ్మ వద్ద బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ టీడీపీ విజయం పట్ల సంతోషం వ్యక్తం చేసారు. టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలే తమ అభ్యర్థుల ఘనవిజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. పులివెందులలో ఇప్పటిదాకా ఫ్యాక్షన్ కల్చర్ నడిచిందని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎలక్షన్ కల్చర్ మొదలైందన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ అఖండ విజయాలు పూర్తిగా ప్రజావిజయంగా ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, వెంకన్నపాళెం సర్పంచ్ కోకర్ల మధుయాదవ్, ఎంపీటీసీ సభ్యులు షంషుద్దీన్, దారా సురేష్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సిద్దపరెడ్డి పోలమ్మ, షేక్ నౌషాద్ బాష, తల్లం శ్రీనివాసులు, షేక్ అక్బర్ భాష, నాగభూషణం, గురునాథం, సోషల్ మీడియా మండల కన్వీనర్ మీజూరు మధుబాబు, ఎంబేటి రూపేష్ తదితరులు పాల్గొన్నారు.




# భక్తుల భద్రతే లక్ష్యంగా పటిష్ట ఏర్పాట్లు

**టీటీడీ ఈవో జె.శ్యామలరావు**



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబరు 24 నుండి అక్టోబరు 2వ తేదీ వరకు జరుగనున్న సాలకట్ల బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులు సంతృప్తికరంగా స్వామివారిని దర్శించుకునేలా, వారి భద్రతే లక్ష్యంగా టిటిడి విజిలెన్స్, పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని ఈవో కార్యాలయంలో గురువారం అధికారులతో ఆయన సమీక్షించా రు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, గత బ్రహ్మోత్సవాల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సారి బ్రహ్మోత్సవాలలో టీటీడీ విజిలెన్స్ పోలీస్ సిబ్బంది సమన్వయంతో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వాహన సేవలు తిలకించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. అలిపిరి చెక్ పాయింట్ వద్ద అదనంగా మరో 12 స్కానర్లను త్వరిత గతిన ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గరుడ సేవకు భక్తులు విశేషంగా తరలివస్తారని, అందుకు తగ్గట్లు భద్రతా, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. అధిక సంఖ్యలో రానున్న వాహనాల మూలంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. తిరుమల, తిరుపతిలలో పార్కింగ్ ప్రాంతాలను పోలీస్, విజిలెన్స్ అధికారులు ముందస్తుగా పరిశీలించాలన్నారు. భక్తులకు సులభంగా తెలిసేలా తిరుమల, తిరుపతి ముఖ్య కూడళ్లలో వివిధ భాషలలో సైన్‌బోర్డులు, సూచికబోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. అదేవిధంగా తిరుపతి, తిరుమలలో పార్కింగ్ ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నారు. ఈ సమీవేశంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరి వర్చువల్‌గా, సివిఎస్వో మురళీకృష్ణ, ఎఫ్ఏ అండ్ సిఏవో ఓ.బాలాజి, విజివో ఎన్. రాంకుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# పిజిఆర్ఎస్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి**



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికా రులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యే కంగా, రెవెన్యూ డివిజన్, అధికారులు, మునిసిపల్ కమీషనర్లు, తాహసిల్దార్లు, మండల తదితర అధికారులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరి ష్కార వేదిక అర్జీలు పరిష్కారంపై జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి , డిఆర్ఓ మోహన్ కుమార్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ట్రైనింగ్ కలెక్టర్ నరేంద్ర పాడెల్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండ రాదని తెలిపారు. అలాగే వివిధ అభివృద్ధి పనులు ఎలా ఉన్నాయో పరిశీలించి నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు గ్రామాలలో వివిధ పిటిషన్ లో వచ్చిన అర్జీదారులకు సంతృప్తికరమైన సేవలను అందించాలని ఆదేశించారు. బైరెడ్డిపల్లి, గంగ వరం, పూతలపట్టు, విద్యుత్ శాఖ అధికారులతో వచ్చిన వినుతలను ఎలా పరిష్కరించారో ఆరా తీశారు. జిల్లాలోని 10 ఎస్సీ, ఎస్టీ, కాలనీలలో ఉచిత వైద్య సేవలు అందించడానికి దశలవారీగా జిల్లాలోని అన్ని ఎస్సీ, ఎస్టి కాలనీలలో ఉచిత సేవలు అందించడానికి కార్యాచరణ ప్రణాళికలు చేపట్టాలని, డి సి హెచ్ ఓ ను, ఆదేశిం చారు. జిల్లాలోని అన్ని శాఖలు హెచ్వోడీలు కచ్చితంగా ఉత్తర ప్రత్యుత్తర కొరకు కార్యాలయాలలో ఈ ఆఫీస్ ద్వారా ఫైల్ ను నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల హెచ్ఓడిలు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ దొంగల అరెస్ట్

**49 సెల్ ఫోన్లు, రూ.2,80,000 నగదు స్వాధీనం**




**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్ :** కాజేసిన సెల్ ఫోన్ ల నుండి డబ్బులు కాజేస్తున్న ముగ్గురు నిందితులను ఈస్ట్ సిఐ శ్రీనివాసులు నేతృత్వంలో ఈస్ట్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 49 సెల్ ఫోన్లు, 2,80,000 నగదు ను స్వాధీనం చేసుకున్నట్లు ఈస్ట్ డిఎస్పి భక్తవత్సలం మీడియాకు తెలిపారు. ఈస్ట్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ భక్తవత్సలం, సిఐ శ్రీనివాసులు మాట్లాడారు. హైదరాబాద్ బాగ్ లింగంపల్లి కి చెందిన రామకృష్ణ కుమారుడు 33 సంవత్సరాల హరికృష్ణ. అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం ఎరుకుల పల్లెకు చెందిన కేశవ కుమారుడు 21 సంవత్సరాల అశోక్. నెల్లూరు జిల్లా వరికుంటపాడు ఇరువురు గ్రామానికి చెందిన హజరత్ రెడ్డి కుమారుడు 26 సంవత్సరాల గడ్డం కసిరెడ్డి. వీరు ముగ్గురు ఓ దొంగతనం కేసులో జైలులో కలిసి స్నేహితులుగా మరి జైలు నుండి బయటకు వచ్చారు. శ్రీనివాసం, విష్ణు నివాసంలలో భక్తులు అలసిపోయి విశ్రాంతి తీసుకుంటుండగా వారి సెల్ ఫోన్లు చార్జింగ్ పెట్టినప్పుడు దొంగలించే వారు. ఆ సెల్ఫోన్లో ఉన్న పేటీఎం గూగుల్ పే ఫోన్ పే లలో ఉన్న డబ్బుల ను డ్రా చేసుకునేందుకు వ్యూహాలు రచించేవారు. దొంగలించిన సెల్ ఫోన్ల నుండి ఇతరులకు డబ్బులు పంపిస్తామని నమ్మబలికి వారి చేత క్యాష్ నగదు తీసుకొని ఫోన్ పే పేటియం ల ద్వారా పంపేవారు. అలాగే పెట్రోల్ బంకుల వద్ద హాస్పిటల్లో మా బంధువులు ఉన్నారని మోసం చేసి నగదు రూపంలో డబ్బులు తీసుకునే వారు. ఈ క్రమంలో నిందితులు ముగ్గురు ఇతరులకు ఫోన్ పే గూగుల్ పే పేటియం ద్వారా సుమారు 3లక్షల ఆరువేల రూపాయలు నగదును పొందారు. నిందితులు ముగ్గురు గోవిందరాజ స్వామి పుష్కరిని వద్ద చచ్చాదుతుండగా ఈస్ట్ శ్రీ శ్రీనివాసులు నేతృత్వంలో పోలీస్ సిబ్బంది ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారించడంతో సెల్ ఫోన్ ల దొంగత నాలు బయటపడ్డాయి. వారి వద్ద నుంచి దొంగలించిన 49 సెల్ ఫోన్ లను, 2,80,000 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పి తెలిపారు.

## వీధి దీపాల ఏర్పాటును పరిశీలించిన కమిషనర్

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపల్ పరిధిలో 24 గంటలు రాత్రి పగులు అని లేకుండా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటూ.. కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి కేరాఫ్‌గా నిలుస్తున్నారు. మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన కొత్త కరెంట్ స్తంభాలును,కొత్త లైట్లును కమిషనర్ శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా అమరావతి కాలనీలో వీధి దీపాల గురించి రాత్రిపూట మున్సిపల్ పరిధి ప్రాంతంలోని వీధి దీపాలను పరిశీలించారు. కొన్ని ప్రాంతాలలో లైట్లు వెలగడం లేదని.. అలాంటి చోట్లలో వెంటనే కొత్త లైట్లు మార్చాలని లైటింగ్ సిబ్బందిని ఆదేశించారు.



# నగరిలో విజయవంతమైన అన్నదాత సుఖీభవ ట్రాక్టర్ ర్యాలీ

**అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం**
**మ్యాంగో బోర్డు ఏర్పాటు కోసం కృతనిశ్చయంతో పనిచేస్తున్నాం**
**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే భాను ప్రకాష్**
**ర్యాలీలో పాల్గొని , రైతన్నలకు దన్నుగా నిలిచిన ఎంపీ, ఎమ్మెల్యే**

**నగరి మేజర్ న్యూస్** రైతే దేశానికి వెన్నెముక అనీ.., ఈ నేపథ్యంలోనే అన్నదాతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ పేర్కొన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని తెలియజేశారు. ఈ క్రమంలోనే అన్నదాత సుఖీభవ పథకానికి శ్రీకారం చుట్టి, పెట్టుబడి నిధి కింద ఏటా 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రైతన్నలకు అందించి, వారి సంక్షేమానికి పాటుపడుతున్నారని చెప్పారు. తొలివిడతగా ఇప్పటికే 7 వేల రూపాయలను అన్నదాతల ఖాతాల్లోకి జమ చేశారని తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వ దార్శినికతనకు నిదర్శనమన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేసిన నేపథ్యంలో.. కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ... నగరి నియోజకవర్గం రైతన్నలు గురువారం నగరిలో నిర్వహించిన ట్రాక్టర్ల ర్యాలీ కార్యక్రమాన్ని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరై.., జై జవాన్ జై కిసాన్ అని నినాదాలు చేస్తూ.. ట్రాక్టర్లు నడుపుతూ ప్రారంభించారు. అంతకుముందు నగరికి చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యే, చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ లకు నగరి నియోజకవర్గం టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు ,కార్యకర్తలు, రైతులు, మహిళా రైతులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి సుమారు రెండు కిలోమీటర్లు ర్యాలీలో పాల్గొని, రైతన్నలకు దన్నుగా నిలిచారు. వారికి కూటమి ప్రభుత్వం అండగా ఉందని నిరూపించారు. తర్వాత నగరి వ్యవసాయ మార్కెట్లో జరిగిన రైతు సంబర సభలో పాల్గొని, ప్రసంగించారు. రైతు పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. దేశానికి పటెట్టన్నం పెట్టే అన్నదాతను కాపాడుకోవాల్సిన బాధ్యత తమ అందరి పై ఉందన్నారు. ఆ దిశగానే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు సమన్వయంతో పనిచేసినప్పుడే దేశం ప్రగతి పథంలో పయనిస్తుందన్నారు. ఈసారి మామిడి పంట అధిక దిగుబడిని తాము ముందే గ్రహించి.., రాష్ట్ర ముఖ్యమంత్రి కి తెలియజేశామన్నారు. దీనికి తక్షణం స్పందించిన ఏపీ సీఎం చంద్రబాబు.., ఆ దిశగా చర్యలు చేపట్టి మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, ఆదుకున్నారని వివరించారు. ఇకపోతే చిత్తూరు పార్లమెంటులో మ్యాంగో బోర్డును ఏర్పాటు చేయడం ద్వారానే మామిడి రైతుల సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపించినవారిమవుతామని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్.., మ్యాంగో బోర్డు ఏర్పాటు కోసం కృత నిశ్చయముతో పనిచేస్తున్నామని ఉద్ఘాటించారు. నగరిలోని ఓం శక్తి ఆలయం, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా, మార్కెట్ యార్డ్ వరకు కొనసాగిన అన్నదాత సుఖీభవ ట్రాక్టర్ల ర్యాలీ జై జవాన్.. జై కిసాన్ నినాదాలతో హోరెత్తింది. రెడీమేడ్ కుట్టు పరిశ్రమను సందర్శించిన ఎంపీ, ఎమ్మెల్యేలు సమావేశానంతరం నగరి వ్యవసాయ మార్కెట్ యార్డులోని రెడీ మేడ్ పరిశ్రమను చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ సందర్శించారు. అక్కడ దర్జీలు కుట్టు మిషన్ల ద్వారా షర్టులను తయారు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అదే సమయంలో ఎందరికో ఉపాధినిస్తున్న రెడీమేడ్ పరిశ్రమ యాజమాన్యాన్ని అభినందించారు. నగరి ఆర్డీవో కార్యాలయంలో కలెక్టర్ తో సమావేశమైన ఎంపీ, ఎమ్మెల్యేలు నగరి నియోజకవర్గ పర్యటనలో భాగంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ నగరి ఆర్డీవో కార్యాలయంలో కలెక్టర్ సుమిత్ కుమార్ తో సమావేశమయ్యారు.. నగరిలో నెలకొన్న రెవెన్యూ సమస్యల పై సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో నగరి నియోజకవర్గం, నగరి మండలం, తెరణి గ్రామానికి చెందిన దళితులు తమకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని ఎంపీ, ఎమ్మెల్యేలకు విన్నవించగా తక్షణం స్పందించిన ప్రజా ప్రతినిధులు.., తెరణి గ్రామ దళితులకు ఇంటి స్థలాలను కేటాయించాలని అక్కడే ఉన్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కి సూచించారు.

# అన్నదాతల ఆనంద మే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**– అన్నదాత సుఖీభవ" నిధులు జమపై రైతుల హర్షం**
**– చిత్తూరులో వందలాది ట్రాక్టర్లతో ర్యాలీ**
**– రైతులతో కలిసి స్వయంగా ట్రాక్టర్ నడిపిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రైతుల సంక్షేమం అన్నదాతల సంతోషమే కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని అన్నదాతలకు "అన్నదాత సుఖీభవ" పథకం అమలులో భాగంగా మొదటి విడత నిధులు రూ. 7వేలు జమైన సందర్భంగా చిత్తూరు నియోజకవర్గ రైతులు సంతోషంగా గురువారం వందలాది ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన సాయానికి సంతోషపడుతూ.. ట్రాక్టర్లకు పచ్చ తోరణాలు.. అరటి చెట్లు కట్టి పీవీకేఎన్ కళాశాల నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించగా... ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ రైతులతో కలిసి స్వయంగా ట్రాక్టర్ నడుపారు. ర్యాలీ అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ.. రైతులకు మొదటి దఫా నిధులు వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మామిడి రైతులను ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కిందన్నారు. మామిడి రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో ఏ రాష్ట్రంలో లేని విధంగా కేజీకి రూ.4 రాయితీ ఇవ్వడంతో, గిట్టుబాటు ధర దక్కేల చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నా రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఉద్దేశంతో రైతులకు నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా కూటమి ప్రభుత్వం రైతులకు వెన్ను దన్నుగా నిలుస్తోందన్నారు. పొలాల్లో గుంతలు చదివించడం, గోకులం షెడ్లు నిర్మించడం, పొలాల్లో మట్టిని పరీక్షించి ఏ పంట వెయ్యాలో సలహా ఇస్తూ కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, భాజాపా సుబ్బానాయుడు, జయచంద్రనాయుడు, వెంకటేష్ యాదవ్, అట్లూరి శ్రీనివాసులు, భారీ సంఖ్యలో రైతులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.





# తిరుమల కొండపై దోపిడీ దొంగల హల్‌చల్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల కొండ పై బుధవారం దోపిడీ దొంగలు హల్ చల్ చేశారు.



తమిళనాడుకు చెందిన కొంతమంది భక్తులు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం బుధవారం తిరుమలకు చేరుకున్నారు. తిరుమలలోని నారాయణ గిరి గదుల సముదాయానికి సమీపంలో ఉన్న కారు పార్కింగ్ ఏరియాలో తమ కారును పార్క్ చేసి కారులో బంగారం, నగదు, సెల్ ఫోనులు ఉంచి భక్తులు శ్రీవారి దర్శనానికి వెళ్లారు. శ్రీవారి దర్శనం అనంతరం భక్తులు కార్ పార్కింగ్ వద్దకు వచ్చి కారును పరిశీలించగా గుర్తుతెలియని దుండగులు కారు అద్దాలను పగులగొట్టి కారులో దాచి ఉంచిన సుమారు 40 గ్రాముల బంగారాన్ని దుండగులు దోచుకుని వెళ్లినట్లు భక్తులు గుర్తించారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుందామని తిరుమలకు వస్తే ఆ స్వామివారి సన్నిధి లోనే తమ కారులో దొంగతనం జరగడంతో భక్తులు ఆందోళనకు గురయ్యారు. బాధితులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నారు. శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇలాంటి ఘటనలు జరగడంతో భక్తులు ప్రశాంతతను కోల్పోతున్నారు. తిరుమల కొండపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు చేపట్టాలని శ్రీవారు భక్తులు కోరుకుంటున్నారు.

# ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష - రూ.6 లక్షల జరిమానా

**– తీర్పు వెల్లడించిన ఆర్‌ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షల చొప్పున జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి గురువారం తీర్పు నిచ్చారు. ఆర్ఎస్ఎఎస్టీఎఫ్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 15/2020 కేసులో ఈ ముద్దాయి తిరుపతి జిల్లా నాగపట్ల ఈస్ట్ బీట్ చామల రేంజి పరిధిలో అరెస్టయ్యాడు. ఈ వ్యక్తి తమిళనాడు తిరువన్నామలై జిల్లా కు చెందిన చిన్న స్వామి, కాగా ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

# శ్రీవారిని దర్శించుకున్న సినీనటి జాన్వీ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్రా

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో శ్రీవారిని సినీనటి జాన్వీ కపూర్ , సిద్ధార్థ్ మల్హోత్రా దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితుల వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.





# చిత్తూరు మార్కెట్ కమిటీ నియామకం ఉత్తర్వులు అందజేత

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకం చేపడుతూ ఉత్తర్వులు జారీ చేసింది విషయం తెలిసిందే. ఈ ఉత్తర్వుల పత్రాలను చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇందుమతి గురువారం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌కి అందించారు. చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ గౌరవ చైర్మన్ గా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గారు, ఛైర్మన్ గా వైయ్యాసి ఝాన్సీ రాణి, వైస్ చైర్మన్ గా పి.అనురాధ, మరో 18మందిని సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# సూపర్ సిక్స్ - సూపర్ హిట్, ట్రాక్టర్లుతో అన్నదాత- సుఖీభవ విజయోత్సవ ర్యాలీ

**– పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** అన్నదాత సుఖీభవ రైతుల ఖాతాలలో నగదు జమ కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామం నుండి శ్రీకాళహస్తి పట్టణం పానగల్ ఏపీ సీడ్స్ సర్కిల్ నాలుగు మాడ వీధులు ర్యాలీగా ఎద్దులు బండిలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ర్యాలీలో ఎంతో ఉత్సాహంగా రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతుకు ఏడాదికి పెట్టుబడి సహాయం కింద 20,000 అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తొలి విడతగా 7000 అందించడం జరిగింది.




ఇటీవల స్వర్గస్తులైన మాజీ శాసనసభ్యులు చెంచురెడ్డికి రెండు నిమిషాలు మౌనం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాటించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మనం ఈరోజు కడుపు నిండా అన్నం తింటున్నాం అన్న ఆరోగ్యంగా ఉన్నాం అన్న ఒకరి కష్టం ఆ కష్టం మన రైతన్న వల్లే, ఇక్కడకు చెప్పిన వెంటనే ఈరోజు ఇంత పెద్ద ఎత్తున రైతులు వచ్చారు, గోపాలన్న కడుపులో పుట్టిన అదృష్టం వల్ల ఈరోజు ఇంతమంది రైతులు నాకోసం వచ్చారు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతులు కోసం ప్రతి ఏడాది 20 వేల రూపాయలు వేస్తారు, మొదటి విడతగా ఏడు వేల రూపాయలు వేయడం జరిగింది, రైతులకు రైతు సంక్షేమం కోసం పాటుపడే ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు. అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



# సుదహాలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాయల్ చెరువు రోడ్డులోని సుదహ స్కూలు నందు కృష్ణాష్టమి వేడువలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు గోపిక, శ్రీకృష్ణుడు వేషధారణతో ఆకట్టుకున్నారు. సుధాహ స్కూల్ విద్యార్థులు చేపట్టిన వేషధారణలో అందర్నీ అలరించాయి. అలాగే ఉట్టు కొట్టే కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డాక్టర్ నీలిమ కృష్ణాష్టమి విశిష్టతను, కృష్ణుని జన్మవృత్తాంతం, బాల్యం నుంచి కంసవద తదితర అంశాలపై పిల్లలకు వివరించారు. మోక్షం, యోగం, జ్ఞానం, భక్తి వంటి పవిత్రమైన అంశాలతో మనకు కృష్ణ గీత ద్వారా అందించిన భగవద్గీత ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సుదహ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్ మధు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వెటర్నరీ వర్సిటీలో ఆహారంలో పురుగులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** శ్రీవేంకటేశ్వర పశు వైద్య విశ్వ విద్యాలయంలోని నకుల బాలుర వసతి గృహంలో టిఫిన్ లో పురుగులు పడ్డాయని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే విద్యార్థులు వర్సిటీ అడిషనల్ వార్డెన్ తిరుపతి రెడ్డికి ఫిర్యాదు చేయగా ఆయన సంబంధిత సామాజిక వర్గ విద్యార్థులతో బెదిరింపులకు దిగి, సిగరెట్ కాలుస్తూ గొడవకు రావడం జరిగిందని వాపోయారు. ప్రతిష్టాత్మకమైన శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంలో ఎందరో మేధావులు అందించినటువంటి ఈ విద్యాలయంలో అడిషనల్ వార్డెన్ సమక్షంలోనే ఈ విధంగా జరగడం సిగ్గుచేటని, విద్యార్థులకు, బీసీ విద్యార్థి నాయకులకు అవమానకరమన్నారు. ఇదే విషయం వర్సిటీ ఇంచార్జ్ ఉపకులపతి దృష్టికి తీసుకెళ్తే ఏకపక్షంగా గొడవకి దిగిన తిరుపతి రెడ్డి అధికారులకి సమర్థించడం శోచనీయం అన్నారు. విద్యార్థులపై జరిగిన దాడిని ఖండిస్తూ బిసి విద్యార్థులకు ధైర్యాన్ని , భద్రతను కల్పించే విధంగా చర్యలు చేపట్టి బెదిరించిన అడిషనల్ వార్డెన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యు ఎన్ రావు, విజయ్, ఇబ్రా, విద్యార్థులు పాల్గొన్నారు.



## డాక్టర్ లక్ష్మణ్‌కి స్వాగతం పలికిన బిజెపి నేత కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** తిరుమల శ్రీవారి దర్శనానికి కుటుంబ సమేతంగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు, బిజెపి జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ కె. లక్ష్మణ్‌కి బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్‌తో కలిసి రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ స్వాగతం పలికి సత్కారం చేయడం జరిగింది.



## స్వతంత్ర్య దినోత్సవ వేడుకలకు మంత్రి సత్య కుమార్

**– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆగస్టు 15న చిత్తూరు జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్, నందు జరగబోయే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించేందుకు రాష్ట్ర వైద్య, విద్య శాఖామంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్ గారు రానున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వైద్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ఈనెల 14వ తేదీన రాత్రి ప్రత్యేక విమానంలో హైదరాబాదు నుండి బయలుదేరి తిరుపతి విమానాశ్రయానికి రాత్రి 10.30 తిరుపతి విమానాశ్రయం చేరుకుంటారు అనంతరం రోడ్డు మార్గం ద్వారా చిత్తూరుకు బయలుదేరి చిత్తూరు ఆర్ ఆర్ అండ్ బి అతిథిగృహం నందు చేరుకుంటారు ఆరోజు రాత్రి చిత్తూరులో బస చేస్తారు.తదుపరి ఆగస్టు 15 తేదీన ఉదయం జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి తర్వాత ప్రసంగిస్తారని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటల నుండి రెండు గంటల వరకు చిత్తూరు బ్రహ్మకుమారి ఆశ్రమం నందు పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. సాయంత్రం 4:30 గంటల నుండి ఐదున్నర గంటల వరకు చిత్తూరు ఆర్టిసి బస్టాండ్ నందుశ్రీ శక్తి పథకమును మంత్రి ప్రారంభిస్తారు. అనంతరం సాయంత్రం ఐదున్నర గంటల నుండి రోడ్డు మార్గం ద్వారా హార్సీ హిల్స్ కు బయలుదేరి వెళ్తారని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.



## కూటమి సంక్షేమ పాలన ఫలితమే జడ్పీటీసీల గెలుపు

**– ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనుల ఫలితంగా జడ్పిటిసి స్థానాల్లో గెలుపు సాధ్యమైందని, సుపరిపాలన అందించిన కూటమి ప్రభుత్వానికి పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలు గెలుపును బహుమతిగా అందించారని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. గురువారం ఆయన చిత్తూరులో విలేకరులతో మాట్లాడుతూ.. కడప జిల్లా ఒంటిమిట్ట, పులివెందుల జడ్పీటీసీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో స్థానిక ప్రజలు మొదటిసారిగా తమ ఓటు హక్కును స్వతంత్రంగా వినియోగించుకున్నారన్నారు. దౌర్జన్యాలతో, అరాచకాలతో సాగిన వైకాపాకు ప్రజలు గట్టి బుద్ధి చెప్పారన్నారు. ఎన్నికల్లో వైకాపాకు కనీస స్థాయిలో ఓట్లు రాకపోవడం.. ప్రజల్లో వారి పట్ల ఉన్న వ్యతిరేకతను, కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తుందన్నారు. జడ్పీటీసీ ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇలాంటి ఫలితాలే వస్తాయన్నారు.



### రైతుల అభివృద్ధి ధ్యేయం : ఎమ్మెల్యే అమర్



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** రైతుల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పేర్కొన్నారు. పెద్దపంజాణి పిఏసిఎస్ కు ఎన్నికైన త్రిసభ్య కమిటీ సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సహకార బ్యాంకులో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని త్రిసభ్య కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. రైతులకు అందుబాటులో ఉండి వారి అభివృద్ధికి త్రిసభ్య కమిటీ సభ్యులు సహకరించాలన్నారు.

## పార్టీకి విధేయుడుగా ఉన్నందుకే పట్టం కట్టారు

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** టీడీపీ పార్టీకి విధేయుడుగా పనిచేసినందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనకు రాష్ట్ర మొదలియా కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చారని సీఎంటి త్యాగరాజన్ అన్నారు. గురువారం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి సీఎం టి త్యాగరాజన్ మీడియాతో మాట్లా డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం పనిచే స్తున్నట్లు తెలిపారు. తాను చేసిన సేవను ముఖ్యమంత్రి చంద్రబాబుకు గుర్తించి రాష్ట్ర మొదలి యా కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మొదలియార్లకు అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు. పార్టీలో కష్టపడే వారికి తెలుగుదేశం పార్టీలో గుర్తింపు ఇస్తుందనే దానికి ఇదే నిదర్శనం అన్నారు. ప్రజాస్వామ్య హితంగా ఎన్నికలు జరిగిన సంద ర్భంగా పులివెందులలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించినట్లు మాజీ ఎమ్మెల్సీ దొరబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో చూడ చైర్మన్ కటారి హేమలత, మహిళ జిల్లా అధ్యక్షురాలు అరుణ, జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, నాయకులు తిరుకుమరన్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## చిత్తూరు ఖ్యాతిని పెంచేలా అభివృద్ధి పనులు

**– ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**
**– చిత్తూరు అభివృద్ధి కోసం మరిన్ని ప్రైవేటు పెట్టబడులు రావాలి**
**– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** చిత్తూరు ఖ్యాతిని పెంచేలా.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన స్ఫూర్తితో సొంత ఊరి కోసం అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. నగరంలోని న్యూట్రిన్ ఫ్యాక్టరీ స్థలంలో ఆధునిక హంగులతో నిర్మించనున్న "ఎన్ అవెన్యూ" వాణిజ్య, గృహ సముదాయాల ప్రాజెక్టుకు గురువారం ఉదయం ఎన్ఆర్ఐ కొండా నరేంద్రతో కలిసి శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. గోపూజ, హోమాధి కార్యక్రమాలు నిర్వహించి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులతో కలిసి ప్రాజెక్టు పనులకు భూమి పూజ చేశారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, ఇతర ప్రముఖులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పుట్టిన ఊరికి మంచి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన స్ఫూర్తితో చిత్తూరు నగరంలో ప్రఖ్యాత న్యూట్రిన్ ఫ్యాక్టరీ స్థలంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. తంబళ్లపల్లెకు చెందిన ఎన్నారై మిత్రుడు కొండా నరేంద్రతో కలిసి ప్రపంచ స్థాయి షాపింగ్ మాల్స్, హోటల్స్, గృహ సముదాల నిర్మాణాలను చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టుల ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఇదే స్ఫూర్తితో చిత్తూరు చెందిన చాలామంది దేశ, విదేశాల్లో బాగా స్థిరపడ్డారని, వారంతా వచ్చి చిత్తూరులో పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ సమిత్ కుమార్ మాట్లాడుతూ చిత్తూరులో పెట్టుబడులు పెట్టడానికి మంచి అవకాశాలు ఉన్నాయని ప్రైవేట్ పెట్టుబడుల ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. మౌలిక సదుపాయాలు, ఇతర రంగాలలో ప్రైవేటు పెట్టుబడులను స్వాగతిస్తున్నామని, వీరి స్ఫూర్తితో మరింత మంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గురజాల చెన్నకేశవులు నాయుడు, గురజాల జీవన్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, తెదేపా పరిశీలకులు సునీల్ కుమార్, సీఎంటీ త్యాగరాజులు, కాజూరు బాలాజీ, గాంధీ, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.





### ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించండి : కమిషనర్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** నగరంలోని ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను, పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఉదయం నగరంలోని రామచంద్ర పుష్కరిణీ, పట్నూలు వీధి, గిరిపురం, జ్యోతి థియేటర్ కూడలి తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, ప్రజా పిర్యాదులను కార్పొరేటర్ రేవతి, అధికారులతో కలసి పరిశీలించారు. ఎస్వీయూ తారక రామ స్టేడియంలో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. పట్నూల్ వీధిలోని కూరగాయల మార్కెట్ అపరిశుభ్రంగా ఉండడం పట్ల అసహన వ్యక్తం చేశారు. మీ ఇంటికి చెత్త వాహనం ఈ సమయంలో వస్తోంది, నీరు సక్రమంగా సరఫరా అవుతున్నాయా? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి, వ్యాపార సముదాయాల నుండి ఒక ప్రణాళిక ప్రకారం తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని అన్నారు. వాహనాలు ఒకే సమయంలో ఆయా ప్రాంతాలకు వెళ్లేలా చూడాలని అన్నారు. పట్నూల్ వీధి లోని మార్కెట్ ను శుభ్రంగా ఉంచాలని అన్నారు. ఆమె వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, తుడా ఈఈ. రవీంద్ర, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు మధు, మహేష్, శిల్ప ఉన్నారు.

# జగన్ అరాచక అంతానికి తొలిదెబ్బ ఆరంభం

**– టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్**
**– టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ప్రకటించిన రోజునుంచి వైఎస్ జగన్ రెడ్డిలోని తలబిరుసు, అరాచక ఆలోచన, పగ – ప్రతీకార లక్షణాల అంతానికి పులివెందుల , ఒంటిమిట్ట జెడ్పిటిసి ఎన్నికల ఫలితాలతో మొదటి దెబ్బ తగిలాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్ వ్యాఖ్యానించారు. గురువారం సాయంత్రం ఆయన చిత్తూరులోని టిడిపి జిల్లా కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్‌తో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సురేంద్ర కుమార్ మాట్లాడుతూ నిరంతరం జగన్ రెడ్డి అడ్డా అని తాటాకు చప్పుళ్ళు, ప్రగల్బాలు పలికే కడప జిల్లాలోని పులివెందుల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భారీ ఘన విజయం సాధించడం చారిత్రాత్మకం అన్నారు. కడప జిల్లాలోనే ఏకంగా రెండు చోట్ల టిడిపి భారీ మెజారిటీతో గెలుపు పట్ల హర్షం ప్రకటించారు. అందుకు కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన మంచి పనుల, మంచి



పాలన చూసి ఓటర్లు టిడిపికి అనుకూలంగా ఓట్లు వేసి గెలిపించారని చెప్పారు. ఈ ఎన్నికలలో గెలుపు టీడీపీది మాత్రమే కాదు... ఈ గెలుపు ప్రజల గెలుపు.. ప్రజాస్వామ్యం గెలుపు అని సురేంద్ర కుమార్ ప్రకటించారు. గత 30 సంవత్సరాలుగా పులివెందులలో ఎలాంటి ఎన్నికలు జరిగాయో అక్కడి ప్రజలకు తెలుసన్నారు. అక్కడ ఎన్నికలు అంటే అంతా ఏకపక్షమే... అని విమర్శించారు. దీన్నిబట్టి వైఎస్ కుటుంబం అక్కడ ప్రజలను భయం గుప్పెట్లో పెట్టి ఏ ఎన్నికైనా తమ ఇష్టానుసారం గా ఏకపక్షము గా నిర్వహించుకొనే వారన్నారు.

## రైతు సంబరాల ట్రాక్టర్ ర్యాలీ ప్రారంభం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పెనుమూరు మండలంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ స్థాయిలో జరిగిన రైతు సంబరాల ట్రాక్టర్ ర్యాలీకి దేవళంపేటలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ తనయుడు వీఎం రాహుల్ జెండా ఊపి ప్రారంభించారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అనే నినాదాలతో గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్ ఆధ్వర్యంలో రైతు సంబరాల కార్యక్రమానికి మండలంలోని దేవళంపేట నుండి విజయోత్సవ పు ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు ఐట్టే చాణిక్య ప్రతాప్, టిడిపి యువ నాయకులు భాష్యం సతీష్ నాయుడు, సైని, కుమార్, వర్మ, శేఖర్ మండడి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆటస్థలంలో పిచ్చి మొక్కల తొలగింపు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని డిఎం పురం పంచాయతీలో ఉన్న డి.ఎంపురం ఉన్నత పాఠశాల ఆటస్థలం లోని పిచ్చి మొక్కలను గురువారం పాఠశాల కమిటీ చైర్మన్ త్యాగరాజు తొలగించారు. పాఠశాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెచ్.ఎం నాదముని రెడ్డి పిలుపు మేరకు తన సొంత నిధులతో ప్రాంగణంలోని పిచ్చి మొక్కలను తొలగించారు.పంద్రాగస్టు స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని చెత్తా చెదారం పిచ్చి మొక్కలతో ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరచడానికి చర్యలు చేపట్టినట్లు హెచ్ఎం తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ ముందుకురావడం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో వ్యాయామ సంచాలకులు కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు సరస్వతి,బొజ్జా రాము,ఢిల్లీ బాబు,మాలతి, కలైవాణి, రాములు, సుమతి, రంజిత్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎర్రకోట స్వాతంత్ర్య సంబరాల్లో గడ్డంవారి పల్లి సర్పంచ్ భాగ్యవతి హరినాథ్



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** ఢిల్లీలో జరగనున్న స్వాతంత్ర్య సంబరాల్లో గడ్డంవారి పల్లికి చెందిన సర్పంచ్ భాగ్యవతి హరినాథ్‌కు ఆహ్వానం వచ్చింది. పంచాయతీలో అనేక సంస్కరణలు తేవడంతో పాటు వాటర్షెడ్ నిర్వహణలో అత్యంత ప్రతిభగనిపర్చిన సర్పంచ్ భాగ్యవతి హరినాథ్ ను అభినందిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆహ్వానం పలికింది. ఈనెల 15న ఎర్రకోట లో జరిగే సంబరాల్లో పాల్గొననున్నారు. ఈ మేరకు భాగ్యవతి హరినాథ్ ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా రామకృష్ణారెడ్డి వర్ధంతి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** చిత్తూరు మాజీ ఎంపీ దివంగత నూతన కాలువ రామకృష్ణారెడ్డి వర్ధంతిని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు జరిగాయి. తొలుత కెలవాతిలోని రామకృష్ణారెడ్డి ఘాట్ వద్ద పలమనేరు ఎమ్మెల్యే నూతన కాలువ అమర్నాథరెడ్డి గువ్వల రమేష్ రెడ్డిలు నివాళులర్పించారు. తర్వాత చౌడేపల్లి లో గల రామకృష్ణారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చౌడేపల్లి సమితి స్థాయి నుంచి ఢిల్లీ ఎంపీ స్థాయి వరకు దివంగత నూతన కాలువ రామకృష్ణారెడ్డి సమాజానికి చేసిన సేవలను గురించి ఈ సందర్భంగా గువ్వల రమేష్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కుమార్ రెడ్డి, అర్జున్ రాయల్, పెద్ద ఎల్లకుంట్ల రమేష్, గడ్డం వారి పల్లి మాజీ సర్పంచ్ వెంకటరమణ, చారాల విజయ భాస్కర్ రెడ్డి, బాబు నాయుడు ,పవన్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్వేటినగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో చేర్చాలని కోరుతు సంతకాల సేకరణ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** భౌగోళికంగా, నైసర్గికంగా తిరుపతికి దగ్గరగా ఉన్న కార్వేటినగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో చేర్చాలని కోరుతు గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి మేళం. వెంకటకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో కార్వేటినగరంలో సంతకాల సేకరణ చేయడం జరిగింది. తుడ పరిధిలో ఉండి తిరుపతికి 35 కిలోమీటర్ల దూరంలో ఉండి నిత్యం సుమారు 2000 మంది విద్యార్థులు, ఉద్యోగస్తులు మండలం నుండి తిరుపతికి రాకపోకలు సాగిస్తున్నారు మరియు కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న తిరుపతి జిల్లా పరిధిలో ఉన్న పుత్తూరు పట్టణానికి ప్రతి రోజు మండలం నుండి సుమారు 5000 మంది ఉన్నత చదువులకై, ఉద్యోగరీత్యా రాకపోకలు సాగిస్తున్నారు, అదే చిత్తూరుకు వెళ్లాలంటే 54 కిలోమీటర్ల దూరం వెళ్ళాల్సి ఉంటుంది, మరియు విద్యార్థులకు భవిష్యత్తులో లోకల్, నాన్ లోకల్ సమస్యలు వస్తాయి కావున మండలాన్ని తిరుపతి జిల్లాలో చేర్చ వలసిందిగా మండల ప్రజలు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో సుదర్శనం.దేవరాజులు, షణ్ముగం, జయంత్, భరత్, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటి వ్యర్థాల సేకరణపై ప్రత్యేక దృష్టి సారించండి

**- ఐటీసీ సంస్థతో కుదిరిన ఎంఓయు**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** చిత్తూరు నగర పాలక సంస్థ పరిధిలో ప్రతి ఇంటి నుంచి వ్యర్థాల సేకరణ మరింత పక్కాగా, సమర్థవంతంగా సేకరించడానికి, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడంపై ప్రజల్లో మరింత అవగాహన పెంచడానికి చిత్తూరు నగరపాలక సంస్థ ఐటీసీ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రస్థాయిలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌తో కుదిరిన ఒప్పందంలో భాగంగా మంగళవారం సాయంత్రం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఐటీసీ సంస్థ డీజీఎం ఉమాకాంత్, ఏజీఎస్ గోపాలకృష్ణమూర్తితో సమావేశం నిర్వహించి ఎంఓయు కుదుర్చుకున్నారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... నగరపాలక పరిధిలో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ, తడి,పొడి చెత్తగా వేరు చేయడం, వ్యర్థాల నిర్వహణ అంశాలపై ఐటీసీ క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. వ్యర్థాల నిర్వహణ, సెగ్రిగేషన్, ప్రాసెసింగ్ చేయడంలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో కలిసి ఐటీసీ పనిచేస్తుంది. ఈ మేరకు కార్యక్రమాల నిర్వహణపై సమగ్రంగా చర్చించారు. సమావేశంలో ఎంహెచ్ఓ డా.పి.లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎసీపీ నాగేంద్ర, ఐటీసీ స్టేట్ కోఆర్డినేటర్ హేమ మహేశ్వరి, ఏఈ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.





## అరాచకాన్ని తరిమి కొట్టిన పులివెందుల - సింగల్ విండో చైర్మన్



**తొట్టంబేడు మేజర్‌న్యూస్ :** గడచిన ఐదు దశాబ్దాలుగా పులివెందుల పరిసర ప్రాంతాలలో ఆటవిక సంస్కృతిని ప్రవేశపెట్టి,భారత రాజ్యాంగాన్ని కాదని, తన తాత రాజారెడ్డి సృష్టించిన ప్రత్యేకమైన చట్టాలతో జగన్ రెడ్డి చేస్తున్న అరాచక చర్యలను పులివెందుల ప్రజలు నేడు ఓటు అనే ఆయుధంతో తరిమికొట్టారని తంగేళ్ళ పాలెం సింగిల్ విండో చైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్ కొనియాడారు. ప్రజాస్వామ్యయుతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగిన పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి 6,033 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించడం, అలాగే ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికలో టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి 6,267 ఓట్ల తేడాతో గెలిచి జగన్ ఇలాకాలో ప్రజాస్వామ్యానికి ఊపిరి పోశారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం శివ పాల్గొన్నారు.

## భక్తులకి అండగా ఉంటాం

**శాంతి భద్రతలను కాపాడుతాం**

**: డి.ఎస్.పి జి.రవికుమార్**



**పుత్తూరు(పిచ్చాటూరు), మేజర్ న్యూస్:** రామగిరి దేవాలయంలో ఆడి కృత్తిక సందర్భంగా పిచ్చాటూరు మండలం స్థానిక పోలీస్ స్టేషన్లో డి.ఎస్పి. జి.రవికుమార్ ఆధ్వర్యంలో ఆడికృత్తిక సందర్భంగా రామగిరి దేవాలయంలో శాంతి భద్రతలను కాపాడుతూ భక్తులకు అండగా ఉంటూ దైవ దర్శనం చేసుకునేటట్లు ప్రతి ఒక్కరికి అండగా ఉండాలని అలాగే ఎవరికైనా ఇబ్బందులు కలిగితే అక్కడ ఉన్న మీకు తెలిపితే పరిష్కారం చేయాలని సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ రవీంద్ర, పిచ్చాటూరు ఎస్సై వెంకటేష్, ఆరు మండలాలకు సంబంధించిన ఎస్సైలు పోలీస్ బృందం పాల్గొన్నారు.

## విజన్ ఆఫ్ వికసిత్ పై విద్యార్థులకు పోటీలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని డిఎస్డబ్ల్యు, సిపి, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం, ఎస్వియు పరిధిలోని కళాశాల విద్యార్థిని విద్యార్థులకు వివిధ విభాగాలలో విజన్ ఆఫ్ వికసిత్ భారత్ అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన 19 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో ఎస్పీడబ్ల్యు విద్యార్థినిలు ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. ఎస్ దీప్తి టీం స్కిట్, కే జయంతి బృందం సభ్యులు గ్రూప్ సాంగ్ లో ప్రథమ స్థానంలో నిలిచారు. ఎం.ఎల్ ఎన్ భవ్యశ్రీ వ్యకృత పోటీలో ద్వితీయ స్థానంలో, ఎ.మనుషా రంగోలి పోటీలో తృతీయ స్థానాల్లో నిలిచారు. ఈ మేరకు గురువారం విజేతలుగా నిలిచిన విద్యార్థినిలను కళాశాల ప్రిన్సిపాల్ డా. టి.నారాయణమ్మ, కల్చరల్ కమిటీ కో- ఆర్డినేటర్ కె.నాగపద్మ, సభ్యులు, కళాశాల ఐఐసికో-ఆర్డినేటర్ డా. కె. ఉమారాణిలు ప్రత్యేకంగా అభినందించారు.



## రైతు బజారు ఎస్టేట్ అధికారిగా అనిల్



**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** తిరుపతి ఆర్సీ రోడ్డులోని రైతు బజారు ఎస్టేట్ అధికారిగా పి.అనిల్ కుమార్ నియమితులయ్యారు. ఆయనను తిరుచానూరు, తిరుపతి రైతుబజారులకు ఇన్చార్జ్ ఎస్టేట్ అధికారి గా సీఈవో మాధవీలత ఆదేశాల మేరకు మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి సురేంద్ర గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు. గతంలో తిరుపతి, చిత్తూరులో పని చేశారు. ఇక్కడ ఎస్టేట్ అధికారిగా ఉన్న ఎస్ అయ్యప్పన్ ను నంద్యాల జిల్లా ఆత్మకూరులోని రైతుబజార్ ఎస్టేట్ అధికారి గా బదిలీ చేశారు. ఆయన రైతు బజార్ ఎస్టేట్ అధికారిగా రావడం పట్ల పలువురు రైతు బజార్ మార్కెట్ షాపుల యజమానులు, రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఎస్‌జిఎస్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కళాశాల సంస్కృతం, తెలుగు విభాగాల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్మ గురువులకే గురువని, ఆయన సత్యం, ధర్మం, కరుణ, త్యాగం, నిస్వార్థం వంటి సద్గుణాలకు చిహ్నమన్నారు. విద్యార్థులు శ్రీకృష్ణుని స్మరించుకుంటూ ఆయన ఉపదేశించి భగవద్గీతను పఠనం చేసి జ్ఞానాన్ని పొందాలని సూచించారు. అనంతరం శ్రీకృష్ణజన్మాష్టమిపై విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులతో పాటు భగవద్గీత పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కే కోటీశ్వరయ్య, వైస్ ప్రిన్సిపల్ పరమేశ్వర, డాక్టర్ కొండలరావు, డాక్టర్ శివకుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నరువిలో అత్యాధునిక లివర్ క్లినిక్ ప్రారంభం



**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వేలూరులోని నరువి ఆసుపత్రిలో అత్యాధునిక సాంకేతికతతో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన లివర్ క్లినిక్ ను గురువారం ఆ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ జివి సంపత్ ప్రారంభించారు. ఇందులోప్రత్యేకంగా లివర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జరీ చేయడానికి అనువుగా పరికరాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే లివర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జరీలు అనేకం చేసిన నరువి ఆసుపత్రి, దీనికి గాను ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఈ సర్జరీలకు ఎల్.క్యూబ్ మెడికల్ టీమ్ సహకరించగా ఈ టీమ్ కు డాక్టర్ జాయ్ వర్గీస్, డాక్టర్ వివేక విజ్ లు నాయకత్వం వహించారు. వీరు ఇకపై నరువి ఆసుపత్రిలోనే తమ సేవలను అందించనున్నారు. ఈ టీమ్ ఇటీవల ఒకే రోజులో నాలుగు లివర్ ట్రాన్స్ ప్లాంట్స్ నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు. ఇందులో భాగంగా ఎల్ క్యూబ్, నరువి ఆసుపత్రుల పరస్పర ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ అనితా సంపత్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ పాల్ హెన్రీ, జాకబ్ జోస్, శరవణన్ రామన్, నితిన్ సంపత్ పాల్గొన్నారు.



## బృందావన్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నగరంలోని స్థానిక సంతపేట నందు గల బృందావన్ సీనియర్ సెకండరీ పాఠశాలలో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలను గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ కుమారి, పాఠశాల డైరెక్టర్ ప్రియ తేజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల లోని విద్యార్థులు చిన్ని కృష్ణులుగా, గోపికలుగా, యశోదగ, రాధా కృష్ణులుగా,అందమైన వివిధ వేషధారణతో చూపరులను ఆకట్టుకున్నారు. శ్రీ శ్రీకృష్ణ భగవానుని లీలలు ఉట్టి పడేలా నృత్య ప్రదర్శనలు చేయడంతో పాటు ఉట్టి కొట్టేకార్యక్రమాన్ని చాలా ఆహ్లాదకరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆ ట్రస్టు కార్యాలయం ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, బిజెపి స్టేట్ లీడర్ అజయ్ కుమార్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలియజేశారు. అనంతరం కార్యాలయం వద్ద వెయ్యి మంది పేద ప్రజలకు వస్త్ర దానంతో పాటు అన్నదానం చేనున్నట్లు పేర్కొన్నారు.

## స్వాతంత్ర వీరుల త్యాగఫలం యువతకు స్ఫూర్తి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎందరో స్వాతంత్ర్య వీరులు త్యాగఫలాలు ఈ తరం యువత స్ఫూర్తిగా తీసుకొని అదే ఉత్సాహంతో దేశాభివృద్ధికి పాటుపడాలని, ప్రతి పనిని బాధ్యతాయుతంగా చేస్తూ సమైక్యత భావన పెరగాలని శ్రీపద్మావతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. భువనేశ్వరి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పిలుపుమేరకు పద్మావతి జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన వెయ్యి మంది విద్యార్థినీల చేత హర్ ఘర్ తిరంగా అభియాన్ ర్యాలీని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ జెండాలను చేత పట్టుకొని కళాశాల నుంచి డిగ్రీ కళాశాల వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ అధ్యాపకులు డా.శారద,డా.రాజేంద్రప్రసాద్, శిరీష, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు ఘనంగా శ్రీ కృష్ణాస్వామి వేడుకలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలోని గుడుపల్లి రోడ్డు పైబాటలో నెలకొని యుండు శ్రీ ప్రసన్న కృష్ణార్జున దేవాలయం నందు ఈ నెల 16వ తేదీ శనివారం శ్రీకృష్ణష్టమి సందర్భంగా ఆలయం నందు ఉదయం అభిషేకం,అర్చనలు, ప్రత్యేక పుష్పాలంకరణలు, మధ్యాహ్నం తీర్థ ప్రసాదములు వినియోగం ఉంటుందని ఆలయ ధర్మకర్త బి.యం.దయానిధి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆరోజు సాయంత్రం అత్యంత వైభవంగా శ్రీకృష్ణ భగవానుని ఉత్సవం,మరియు విద్యుత్ దీపాలంకరణ నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కావున కుప్పం పట్టణ ప్రజలు, భక్తులు అందరూ జరగబోవు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ పసాదాలను స్వీకరించి భగవంతుని కృపకు పాత్రులు కావాలని ఆలయ ధర్మకర్త బి.యం.దయానిధి కోరారు.

## ధనమ్మ కుటుంబ సభ్యులకు భూమన కరుణాకర్ రెడ్డి పరామర్శ



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** వైయస్సార్సీపి నాయకురాలు ధనమ్మ కుటుంబ సభ్యులను తిరుపతి జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి పరామర్శించారు. గురువారం నడవలూరు గ్రామానికి చేరుకుని ఆమె కర్మ క్రియల్లో పాల్గొన్నారు అనంతరం ధనమ్మచిత్రపటానికి పుష్పాంజలు ఘటించారు కుమారులు ను ఓదార్చారు. వారికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణపతి రెడ్డి, నాయకులు గిరిధర్ రెడ్డి, సిద్ధమన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సతీష్ రెడ్డి, ఫస్ట్ దశరధి రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం అక్షరాస్యతను సాధించే లక్ష్యంగా ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమం



**చౌడేపల్లిరూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని వెలుగు కేంద్రంలో వెలుగు మండల సమైక్యాలో రెండో ఫేస్ ఉల్లాస్ కార్యక్రమం జరిగింది. ఈ విడతలో 203 వాలంటరీ టీచర్స్ ను నియమించి 2030 మంది నిరక్షరాశులకు నేర్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకొరకు గ్రామం వారిగా వాలంటరీ టీచర్స్ ను సెలెక్ట్ చేసుకుని వారికి ఈరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడల్ట్ ఎడ్యుకేషనల్ డిపార్ట్మెంట్ నుంచి శ్రీ గుణశేఖర్ విచ్చేసినారు. ఇందులో ఏపిఎం, ఏపీవో, సీసీలు, వివో ఏలు పాల్గొన్నారు.

## నేడు సామూహికవరలక్ష్మి పూజ

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** జిల్లా బ్రాహ్మణ సంఘాల సేవా సమితి ఆధ్వర్యంలో తిరుపతి లో 15వ తేదీన వరలక్ష్మి పూజ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధికార ప్రతినిధి బాలాజీ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేదం హరిప్రసాద్, రాష్ట్ర కన్వీనర్ ఆలూరి రామకృష్ణ హాజరవుతారు. 15 సాయంత్రం 5 గంటలకు తిరుపతిలోని నూతనంగా నిర్మించబడిన పుష్పగిరి మఠం "శ్రీ ఉద్దండ వేద పాఠశాల", "కళ్యాణ మండపం"లో ఈ వరలక్ష్మి పూజ పుష్పగిరి పీఠాధిపతులు శ్రీ అభినవోద్దండ శ్రీ విద్యాశంకర భారతిస్వామి ఆశీస్సులతో నిర్వహిస్తున్నారు. జిల్లాలోని మహిళలందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బాలాజీ శర్మ కోరారు.

## పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది

### - జగన్ అహంకారానికి ఈ ఫలితం చెంపపట్టు లాంటిది
### - తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్ గౌడ్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పులివెందులలో జరిగిన జడ్పిటిసి ఎన్నికలలో కూటమి అభ్యర్థి విజయంతో ప్రజాస్వామ్యం గెలిచిందని, ఇది జగన్ అహంకారానికి ఈ ఫలితం చెంప పట్టు లాంటిదని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు రోజుల్లో రాష్ట్రంలో జరిగే ఎన్నికలలో జగన్ పార్టీకి ఎక్కడ కూడా డిపాజిట్లు కూడా దక్కవని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై జగన్ చేసిన వాక్యాలు ఆయన పతనానికి నాంది పలుకుతాయని హెచ్చరించారు. గత 30 ఏళ్లలో ఎప్పుడూ జరిగిన విధంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగడం శుభపరిణామం అన్నారు. రాష్ట్రంలో పరామర్శలు పేరుతో అరాచకం సృష్టిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రజా సమస్యలు గాలికి వదిలేసి బెంగళూరు ఎలంక పాలస్కే పరిమితమయ్యారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఏ ఎన్నిక జరిగిన డిపాజిట్లు కూడా రావని పులివెందుల తీర్పుతో స్పష్టమైందన్నారు. ప్రజా సమస్యల మీద అసెంబ్లీకి రాకుండా ఎలంక ప్యాలెస్ లో ఉన్న జగన్మోహన్ రెడ్డిని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు శాశ్వతంగా రాజకీయ సమాధి కట్టి ఎలహంక లోనే కూర్చోబెడతారని హితవు పలికారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడును మర్యాద పూర్వకంగా కలిసిన కుప్పం నేతలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీష్ నాయుదుని గురువారం బిజెపి కుప్పం నియోజకవర్గ ఇన్ఛార్జ్,కుప్పం రెస్కో డైరెక్టర్ ఎన్ ఎస్ తులసి నాథ్,కుప్పం ప్రభుత్వ ఆసుపత్రి సలహా కమిటీ సభ్యులు కాశీనాథ్ స్వామిలు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సంధర్భంగా ఆయనను ఘనంగా భారీ పూల మాలతో సత్కరించారు. భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు తమను గుర్తించి నామినేటెడ్ పదవులు వచ్చేందుకు కృషి చేసిన జగదీష్ నాయుడుకు వారు సన్మానం చేసినట్టు పేర్కొన్నారు.చిత్తూరు జిల్లా బిజెపి అధ్యక్షుడు జగదీష్ నాయుడు పార్టీకి పనిచేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు.

## యాంటీ ర్యాగింగ్ పై అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కరకంబాడి రోడ్డులోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు హాజరై విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. ర్యాగింగ్ ఒక భూతం లాంటిదని దానివల్ల విద్యార్థులు చాలా సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. విద్యార్థులు ర్యాగింగ్కు పాల్పడితే కలిగే దుష్ప్రభావాలను వివరించారు. ఈ సదస్సులో ప్రిన్సిపల్ డాక్టర్ సి నాధమునిరెడ్డి, రేణిగుంట సీఐ జయచంద్ర, అధ్యాపకులు, పలు విభాగాల చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా వ్యక్తి మృతి



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని చారల పంచాయతీ చారాల గ్రామానికి చెందిన బాలసుబ్రమణ్యం కుమారుడు రవితేజ(25) గురువారం గ్రామ సమీపంలో పంట పొలాల్లో ట్రాక్టర్ దున్నుతుండగా అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తాపడి తలకు తీవ్రమైన గాయం కావడంతో గమనించిన స్థానికులు హుటాహుటిన పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. పుంగనూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స నిర్వహిస్తుండగా రవితేజ మృతి చెందాడు.

## తిరంగా ర్యాలీలో తేజోవతి



**రేణిగుంట మేజర్‌న్యూస్:** రేణిగుంటలో తిరంగా ర్యాలీలో చేపట్టిన రేణిగుంట మండలం నందు రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీమతి జీపాలెం తేజోవతి. గురువారం రేణిగుంట బస్ స్టాండ్ లో నాగార్జున పబ్లిక్ స్కూల్ మరియు శ్రీ వెంకటేశ్వర హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు నినాదాలు చేస్తూ పట్టణమునందు ర్యాలీలో చేపట్టారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు లింగారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జాన్ మధుకర్ ,శ్రీనివాస్ ,మహేంద్ర రెడ్డి, పవన్ సింగ్ శివ దేవరాజు,తేజ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం గెలిచింది

### - పులివెందుల గడ్డలో తెలుగుదేశం పాగ : మండల అధ్యక్షుడు రంగనాథ్



**వి.కోట, మేజర్‌న్యూస్:** ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలిచిందని,టిడిపి అభ్యర్థులు భారీ మెజార్టీ సాధించారని వి.కోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎ.యం.రంగనాథ్ పేర్కొన్నారు. గురువారం దివంగత నేత ఎన్టీ రామారావు విగ్రహం దగ్గర బానసంచ పేల్చి సీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందులలో 40 ఏళ్లుగా స్థానిక ఎన్నికల్లో వై.యస్.ఆర్ కుటుంబం దోచుకోవడం దాచుకోవడం ద్వారా భయపెట్టి గెలిచేదని తెలిపారు. పులివెందులలో బీటెక్ రవి ధైర్యంగా తన భార్యని ఎన్నికల్లో నిలబెట్టారని చెప్పారు.అదే నమ్మకంతో కూటమి సహకారంతో ఆమె భారీ మెజార్టీతో గెలిచిందని పేర్కొన్నారు.ఇంటింటికి వెళ్లి ధైర్యంగా ఓట్లు వేయమని ప్రజలకు చెప్పడంతో వారు ధైర్యంగా వచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా ఓటును మొదటిసారి వేశారని తెలిపారు.అవినాష్ రెడ్డి ఇంటింటికి వచ్చి ఓటు వేయమని సేవ్ డెమొక్రసీ అడుగుతుంటే ప్రజలు నవ్వుకున్నారని గుర్తు చేశారు. సింగల్ విండో అధ్యక్షుడు నారాయణస్వామి మాట్లాడుతూ జడ్పిటిసి ఎన్నికల విజయం మాయువ నాయకుడు లోకేష్ కు బహుమతిగా ఇస్తున్నామని చెప్పారు. భయపెట్టి గెలిచిన ఎన్నికల స్థాయి నుంచి ప్రజాస్వామ్య పద్దతిలో గెలిచి చూపించామని పేర్కొన్నారు. మండల యూత్ ప్రెసిడెంట్ ధీరాజ్ మాట్లాడుతూ పులివెందులలో క్రూయల్ డెమొక్రసీ నుంచి రియల్ డెమొక్రసీ వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, మైనారిటీ నాయకుడు గౌస్ పీర్, సింగల్ విండో డైరెక్టర్లు, అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మోహన్ బాబువిశ్వవిద్యాలయంలో వేడుకగా భారీ తిరంగా ర్యాలీ..



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం, ఏ. రంగంపేట సమీపంలోని సాయినాథ్ నగర్‌లో ఉన్న మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో వేడుకగా భారీ తిరంగ ర్యాలీ నిర్వహించారు. ఆగస్టు 15న నిర్వహించనున్న స్వతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని గురువారం 10 వేల మంది విద్యార్థులతో 4 కిలోమీటర్ల దూరం నినాదాలు చేస్తూ ర్యాలీచేపట్టారు.మూడు వందల మీటర్ల పొడవుతో మూడు రంగుల కద్దర్ వస్త్రంతో తయారుచేసిన భారీ జాతీయ జెండాతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. దారి పొడవున జాతీయ ఐకమత్యానికి స్వాతంత్ర సమరానికి స్వాతంత్ర యోధుల విజయ పోరాటానికి చిహ్నమైన నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. డాక్టర్ మోహన్ బాబు, మంచు విష్ణు, విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య నాగరాజ రామారావు ,రిజిస్ట్రార్ డాక్టర్ సారథి,చిత్ర నాయకుడు శివ బాలాజీ ర్యాలీకి ముందుగా నడుస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా భారతీయులంతా స్వేచ్ఛ వాయువులను పీల్చుకుంటున్నట్లు మోహన్ బాబు చెప్పారు. మూడు రంగుల జెండా నీడలో భారతదేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నదని డాక్టర్ మోహన్ బాబు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం అగ్రస్థానంలో చేరుకుంటుందనటంలో సందేహం లేదన్నారు.మన పూర్వీకులు సాధించిన స్వాతంత్రాన్ని మన యువతకు అందించారని మంచు విష్ణు అన్నారు.

## మాజీ ఎంపీ నూతన కాలువ రామకృష్ణారెడ్డి వర్ధంతి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపి దివం గత నేత నూతన కాల్వ రామ కృష్ణ రెడ్డి 15 వ వర్ధంతి వేడుకలను సీనియర్ టిడిపి నాయకులు మధు సూదన్ రాయల్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూల మాలలువేసిబాణ సంచాలు పేల్చి సంబరాలు నిర్వహించి, ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకృష్ణ రెడ్డి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రత్నమ్మ, అనిల్ రాయల్, అఫ్రోజ్, అల్తాఫ్, పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## సూపర్‌స్టార్ రజినీకాంత్‌ని కలిసిన ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్‌ని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. రజనీకాంత్ సినీ రాజకీయ జీవితం 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు తెలియజేశారు.
















ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## ఘనంగా మాజీ ఎంపీ వర్ధంతి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** చిత్తూరు మాజీ ఎంపీ నూతన కాల్వ రామకృష్ణారెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయనకు పలువురు ఘన నివాళి అర్పించారు. వర్ధంతిని పురస్కరించుకొని ఆయన కుమారులు పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డిలు పెద్దపంజాణి మండలంలోని వారి స్వగ్రామం కెలవాతి లో ఆయన సమాధి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాటిపేరి గ్రామంలో 104 వైద్య సేవలు



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** కాటి పేరి గ్రామంలో 104 వైద్య సిబ్బంది గ్రామం నందు వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ సేవలో కాటి పేరు ప్రజలు సేవలు అందుకొని ఈ సేవలో మాకు ఎంతో అందుబాటులో ఉంటూ ఆరోగ్యాన్ని ఇస్తుందన్నారు. ఇందులో భాగంగా కూటమి ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉన్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో సిబ్బంది అపర్ణ , రోజా , కాటిపేరు టిడిపి నాయకులు భాస్కర్ నాయుడు, గంగాధర్ రెడ్డి, కుమార్ రెడ్డి వెంకట్ రెడ్డిలు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ విద్యార్థులకు విజయ సోపానాలు

**కుప్పం, మేజర్ న్యూస్:** విద్యార్థి దశలో విద్యార్థులు చక్కని క్రమశిక్షణతో మంచి సంకల్పంతో తమ ఉన్నత అవకాశాలను అందుపుచ్చుకోవాలని ప్రముఖ మోటివేటర్ ఆర్ ఎన్ రామలింగం ఉద్ఘటించారు. గురువారం ప్రభుత్వ వృత్తి విద్యా కళాశాలలో విద్యార్థులు ఉద్దేశించి ఉత్పేరణ ప్రసంగాన్ని మోటివేషన్ స్పీచ్ విద్యార్థుల్ని ఆకట్టుకుంది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాలు బాగా కష్టపడి చదివితే మిగిలిన 80 సంవత్సరాలు సుఖవంతమైన జీవితానికి పునాదులవుతుందని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.అదే విధంగా గ్రామీణ విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరి తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ ను అలవర్చుకుంటే తమ గమ్యాన్ని చేరడం సులభతరం అవుతుందన్నారు.అదేవిధంగా రామలింగంని కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది మరియు విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి స్వరణ్, అధ్యాపకులు జగదీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## సాంకేతిక విద్యలో అవకాశాలపై చర్చ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:**



ఆధునిక సాంకేతికతను విద్యలో సమర్ధవంతంగా వినియోగించే అవకాశాలపై యండమూరి వీరేంద్రనాథ్ తో డాక్టర్ ఎం బాలసుబ్రమణ్యం చర్చించారు. తిరుపతి పర్యటనకు విచ్చేసిన రఘుపతి వెంకయ్య అవార్డు గ్రహీత, ప్రసిద్ధ రచయిత మోటివేషనల్ స్పీకర్ యండమూరి వీరేంద్రనాథ్ ను ఎబిఆర్ఎస్ఎం రాష్ట్ర సాంకేతిక విద్యా కార్యదర్శి, ఎస్.వి.యూనివర్శిటీ అధ్యాపకుడు డా.ఎన్.బాలసుబ్రహ్మణ్యం గురువారం ఓ ప్రైవేటు హోటల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సాహిత్యం, వ్యక్తిత్వ వికాసం, యువతలో సానుకూల ఆలోచన భావం పెంపొందించే మార్గాలుపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఎండమూరి రచనలు ప్రసంగాలు ఎన్నో తరాల విద్యార్థులకు ప్రేరణగా నిలిచాయన్నారు. సాహిత్యం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తేవాలనే ఆయన దృక్పథం ఆదర్శనీయంని పేర్కొన్నారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు.

## తాగునీటి సమస్య పరిష్కారం

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మండలం, వెండుగంపల్లి గ్రామంలోని కొన్ని రోజులుగా తాగునీటి కోసం స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కుప్పం మండలం కో క్లస్టర్ ఇంచార్జి వెడి దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి తాగునీటి సమస్యను పరిష్కారం చేయడం జరిగిందని వేడి పేర్కొన్నారు.సమస్య చెప్పిన వెంటనే పరిష్కారం చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి మురుగేష్, (జి.ఎం.ఎస్),యూనిట్ ఇంచార్జి రమేష్, నారాయణ, రామచంద్ర, సేటు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు భూ పంపిణీ పట్టాలు ఇవ్వాలి: ఎంపీపీ

**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** గత ప్రభుత్వం అర్హులైన పేదలకు భూ పంపిణీలో మంజూరు చేసిన పట్టాలను రైతులకు పంపిణీ చేయాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆయన గురువారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వ పాలనలో పేదలకు భూ పంపిణీ పథకంలో బంజరు భూములకు పట్టాలు మంజూరు చేశారని తెలిపారు. అయితే పట్టాదారు పాసు పుస్తకాల్లో తహసీల్దార్ సంతకం చేయలేదని పంపిణీ నిలిచిపోయిందన్నారు. రెవిన్యూ అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకొని పట్టాలను పంపిణీ చేయాలని సూచించారు. తాను కొత్తగా బాధ్యతలు స్వీకరించాలని దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ అమరనాథ్ అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా పేదలందరికీ అందించే బాధ్యత అధికారులకు ఉందని అన్నారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోరాదని సూచించారు.అలాగే రోడ్డు మీద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నారని దీని వలన ప్రమాదాలు జరిగితే భారీ ప్రాణనష్టం జరుగుతుందని తెలిపారు. రోడ్లకు దూరంగా ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలని ట్రాన్స్కో ఏఈ రాంప్రసాద్ రెడ్డిని ఆదేశించారు. రోడ్డుకు దూరంగా ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసేందుకు స్థలాలను ఎవరు ఇవ్వడంలేదని అందుకే రోడ్డు పక్కనే ఏర్పాటు చేస్తున్నామని ఏఈ వివరించారు. ఎక్కడ స్థలాలు కావాలో మా దృష్టికి తీసుకుని వస్తే రైతులతో మాట్లాడి ఉచితంగా తీసి ఇస్తామని ఎంపీపీ తెలిపారు. ఏఈ మాట్లాడుతూ సోలార్ విద్యుత్





ప్రాజెక్టు ఏర్పాటు కోసం రైతులు ముందుకు రావాలన్నారు దీనికి ఐదు ఎకరాల భూమి ఉండాలన్నారు ఎకరాకు సంవత్సరానికి ఎరువు 32,000 వందన ప్రభుత్వం ఇస్తుందన్నారు 30 సంవత్సరాలపాటు లీజుకు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అలాగే ఇళ్లకు సోలార్ విద్యుత్ కు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దీనికి ప్రభుత్వం సబ్సిడీ కూడా ఇస్తుందన్నారు. మండలంలో ఐదు రెవిన్యూ గ్రామాల్లో రీ సర్వే ప్రారంభమైందన్నారు. రీ సర్వేలో భూ సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దార్ అమరనాథ్ తెలిపారు. సబ్సిడీతో జొన్న, మొక్కజొన్న విత్తనాల కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. వీటికి 70 శాతం సబ్సిడీతో రైతులకు అందజేస్తామని పశువైద్యాధికారి ఉష తెలియజేశారు. పాడే రైతుల స్థితిగతులపై సర్వే చేశామని తెలిపారు 1966 మంది రైతులను సర్వేలో గుర్తించామని అన్నారు. డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ మాట్లాడుతూ పీ హెచ్ సీ లో కుక్కకాటుకు మందు కొరత ఉందన్నారు. గ్రామాల్లో ఇళ్ల పక్కన ఉన్న చెత్త దెబ్బలను, మురికినీటి కాలువలను శుభ్రం చేయించడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, తహసీల్దార్ అమరనాథ్, సీడీపీఓ వాణిశ్రీదేవి, ఇన్చార్జి డీవైఈవో ఇందిరా, మండల పశు వైద్యాధికారి ఉష, పి ఎస్ సి డాక్టర్ దినేష్ కుమార్ నాయక్, ఏవో శ్రావణి ఎంపీటీసీలు సిరాజున్నిసా రమణమ్మ, సంపూర్ణమ్మ, సర్పంచ్ లు సుధారాణి, జీవలత, అన్సర్ బాష, ఏపీవో బాలమురళి, ఏపీఎం హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్య సాధనకు ముందడుగు వేయాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** యువత లక్ష్యసాధనలో అడుగు ముందుకు పడాలని అప్పుడే స్వతంత్రంగా జీవించగలరని ప్రముఖ రచయిత, రాష్ట్రపతి అవార్డు గ్రహిత వ్యక్తిత్వ వికాస నిపుణులు యండమూరి వీరేంద్రనాథ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కౌటిల్య ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టెప్ ఫర్ సక్సెస్ అనే ఉచిత అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు స్ఫూర్తి నింపేందుకు ఏకాగ్రత, నాయకత్వ లక్షణాలు, జ్ఞాపకశక్తి మెళుకువలు, విజయానికి కావాలసిన వ్యూహాలు వంటి అంశాలపై ఆసక్తిర ప్రసంగం చేశారు. స్మార్ట్ ఫోన్లకు యువత దూరంగా ఉంటూ లక్ష్య చేధనపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌటిల్య డైరెక్టర్ శ్రీధర్, అధ్యాపకులు హరి, ఎన్ఎన్ రెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




## రెస్కో చైర్మన్ గా ఎన్నికైన ప్రతాప్ కు నాయిబ్రాహ్మణులు ఘన సన్మానం

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం రెస్కో చైర్మన్ గా నియమితులైన ప్రతాప్ ను రాష్ట్ర నాయిబ్రాహ్మణ సాధికారిక సమితి అధ్యక్షులు,టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం ఆధ్వర్యంలో కుప్పం నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సోదరులు తరపున ప్రతాప్ ను ఘనంగా గజామలతో సత్కరించారు.ఈ సందర్భంగా కుప్పం పట్టణంలోని శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానం నందు నియోజకవర్గ నాయి బ్రాహ్మణులు అందరూ కలసి రెస్కో చైర్మన్ ప్రతాప్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ గజమాల వేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా టిటిడి బోర్డు మెంబర్ శాంతారాం మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు కష్టనష్టాల్లో తోడుండి..భరోసా ఇచ్చి అన్ని విషయాల్లో తోడుగా ఉన్న ప్రతాప్ కు రెస్కో చైర్మన్ పదవి రావడం చాలా సంతోషంగా ఉందని వ్యక్తపరిచారు.ఆ కలియుగా వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో మరెన్నో ఉన్నత పదవులును అధిరోహించాలని ఆయన కోరారు.



## సుబ్రమణ్య స్వామి ఆలయంలో ఆడి కృత్తిక అంకురార్పణ

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం కుమారగిరి పై వెలసిన వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆడికృత్తిక సందర్భంగా గురువారం ఉదయం ఆలయంలో అంకురార్పణ ధ్వజారోహణం పూజా కార్యక్ర మంతో ప్రారంభమైంది ధ్వజారోహణం ఉభయ దాతలు లత బాలాజీ నాయుడు, రాధికా ధనుంజయ రెడ్డి, చంద్రావతి కేశవరెడ్డి, కవిత శశిధర్ రెడ్డి, వెంకటరమణ స్వరూప దయానందం కుటుంబ సభ్యులు వెంకటరెడ్డి అనసూయ కృష్ణారెడ్డి, చాబి నాగ్ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో. కృష్ణ నాయక్, మాజీ ఆలయ అధ్యక్షులు ఎం. రవి యాదవ్. రాజశేఖర్. హేమంత్ రెడ్డి. సాయికుమార్. ధన శేఖర్ మొదలియార్ అర్చకులు. మూర్తి స్వామి. కుమారస్వామి. శరవణ స్వామి, ఆలయ సిబ్బంది.



## నాణ్యతతో కూడిన ఆహారం విద్యార్థులకు అందించాలి

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** నాన్నతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని మండల ప్రత్యేక అధికారి విజయ్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని పుదిపట్ల ఉన్నత పాఠశాలలో అమలులో ఉన్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం అమలును పర్యవేక్షించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం చేస్తున్న పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం పథకం అమలు తీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లీలా మాధవి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ సురేష్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు పద్మజ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ వద్ద ప్రతిరోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల్ చెరువు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, కోశాధికారి గౌతమ్ రాజు, ఉప కోశాధికారి చిరంజీవి రెడ్డి భక్తులు కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** ప్రతి పౌరుడి మన సులో భారత జెండా పట్ల గౌరవం, దేశభక్తి, ఐక్యతను పెంపొందించేందుకు భారత ప్రభు త్వం చేపట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమం గురువారం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగింది. కళాశాల జాతీయ కేడెట్ దళం (ఎన్సిసి), జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ ఎస్) విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా అంటే కేవలం జెండా ఎగరేయడం మాత్రమే కాకుండా, త్రివర్ణ పతాకానికి భారతీయ హృదయాల్లో శాశ్వత గౌరవాన్ని పెంపొందించడమే లక్ష్యం అన్నారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను, స్వాతంత్ర పోరాటంలో ప్రజల భాగస్వామ్యాన్ని స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని ఆయన గుర్తు చేశారు. అనంతరం ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పట్టణంలో త్రివర్ణ పతాకాలను చేతబట్టి భారత్ మాతాకీ జై, హర్ ఘర్ తిరంగా నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపప్రిన్సిపాల్ డాక్టర్ కోటేశ్వరయ్య, ఎన్సిసి అధికారి డాక్టర్ శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ కె. శ్రీనివాసులు, వి. బాబురావు, అంతర్గత నాణ్యత హామీ కణం (ఐక్యూ ఏసి) సమన్వయకర్త డాక్టర్ పి. సుజన, ఏ. నాగేశ్వరరావు, డాక్టర్ జి. తిరుమలయ్య, డాక్టర్ జి. గంగయ్య, జ్యోతి తదితర అధ్యాపకులు, ఎన్సిసి కేడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## కొత్తపేట అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్




**కుప్పం,మేజర్ న్యూస్ :** కుప్పం పట్టణం కొత్తపేట అభివృద్ధిలో భాగంగా ప్రారంభమైన పనులను ఆర్ అండ్ బి డి తో కలిసి కమిషనర్ శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. 11వ క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, యూనిట్ ఇంచార్జి ముఖేష్ ల పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో స్థానిక కో ఇన్చార్జి వరదరాజులు, మాజీ ఎంపీటీసీ కృష్ణన్, నాయకులు హరినాథ్ గౌడ్, నాట్టార్ కృష్ణన్, సురేష్, సుకుమార్, అమర్ చంద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం 11వ క్లస్టర్ ఇంచార్జి మాట్లాడుతూ కొత్తపేట అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, కే పి ఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబులు స్థానిక అవసరాలను గుర్తించి, ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి కుప్పం అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నట్టు తెలిపారు. కొత్తపేటలో ఆరంభమైన పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సమావేశంలో శ్రీకాళహస్తి నేతలు

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు.**
**శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు. శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో భవిష్యత్తులో పార్టీ నీ ప్రజలలోకి తీసుకువెళ్లడానికి ఏ విధమైనటువంటి కార్యాచరణ రూపొందించాలి, అదేవిధంగా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు సైనికుల వలె పని చేసి పార్టీ పునర్నిర్మాణం చేయాలని పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా నూతనంగా నియమింపబడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా నియమితులైన జేడీ శీలం. మస్తాన్ వలి ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవదానం, జిల్లా యువజన అధ్యక్షులు సీతారాం, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఫయాజ్, జిల్లా ఓబీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీను గౌడ్, భాస్కర్ రెడ్డి, బాలరాజు రెడ్డి,రజ్జిక్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో సాగునీటి నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో మాట్లాడిన ముఖ్యమంత్రి

**నీటిపారుదల శాఖ అధికారులతో, నీటి సంఘాల అధ్యక్షులతో, ప్రాజెక్ట్ కమిటీ, డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేసిన నారా చంద్రబాబు నాయుడు**

**జిల్లాలో ట్యాంకుల సుందరీకరణలో భాగంగా 20 చెరువులను అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టాలి : జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లాలో ట్యాంకుల సుందరీకరణలో భాగంగా 20 చెరువులను అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టాలని నీటి పారుదల శాఖ అధికారులకు సూచించిన జిల్లా జాయింట్ కలెక్టర్ శు భం బన్సల్.గురువారం మధ్యాహ్నం అమరావతి నుండి జిల్లాల్లో అమలవుతున్న సాగునీటి నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో తిరుపతి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులు, నీటిపారుదల శాఖ అధికారులు, నీటిపారుదల సంఘాల అధ్యక్షు, ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జిల్లాలో సాగునీటి నిర్వహణ సమర్ధవంతంగా నిర్వహించడంలో నీటి సంఘాల విధివిధానాలను వివరించారన్నారు.

ముఖ్యంగా కాలువలు, వాగులు వంకలు నిర్వహణ చెరువుల పూడికతీత, చెరువుల అనుసంధానం గురించి నీటి సంఘాల బాధ్యతలను గుర్తు చేశారనీ అన్నారు. కరువు నివారణ చర్యలలో భాగంగా వరద కాలువలు, పంట కాలువలు, డ్రైనేజ్ కాలువల పూడిక తీసి నీటి ముంపును అరికట్టడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారన్నారు. మైక్రో ఇరిగేషన్ పద్ధతి ద్వారా నీటి సద్వినియోగాన్ని పొదుపుగా ఉపయోగించుకోవాలని నిర్దేశించారన్నారు. అవసరమైన ప్రదేశాలలో మోడల్ ఎత్తిపోతల పథకం ద్వారా చెరువులను నింపడానికి కొత్త సాంకేతిక పద్ధతుల ద్వారా నీటి భద్రతను పెంపొందించాలని ఆదేశించారన్నారు. ఈ సమావేశానికి తెలుగు గంగ చీఫ్ ఇంజనీర్ ఎంఎల్ఎన్ ప్రసాద్, ఇరిగేషన్ ఎస్ ఈ రాధాకృష్ణ , వివిధ నీటిపారుదల శాఖ అధికారులు, నేటిపారుదల సంఘ అధ్యక్షులు, తదితరులు హాజరయ్యారు.

## వెల్లూరు నరువీ ఆసుపత్రిలో ఆధునిక కాలేయ మార్పిడి యూనిట్ ప్రారంభం

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** వెల్లూరు నరువీ ఆసుపత్రిలో కాలేయ చికిత్స కాలేయ మార్పిడి కోసం ఆధునిక వైద్య పరికరాలతో కూడిన ప్రత్యేక శస్త్రచికిత్స విభాగం ను నరువీ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ జి.వి. సంపత్ ప్రారంభించారు. కాలేయ మార్పిడి శస్త్రచికిత్స కోసం నరువీ ఆసుపత్రి ప్రఖ్యాత "ఎల్ క్యాబ్" వైద్య బృందంతో ఒప్పందంపై సంతకం చేసింది. వెల్లూరులో పనిచేస్తున్న నరువి ఆసుపత్రి వైద్య సేవలు అందించడంలో అద్భుతంగా ఉంది. తమిళనాడు నుండి మాత్రమే కాకుండా దేశంలోని వివిధ రాష్ట్రాలు ప్రపంచంలోని వివిధ దేశాల నుండి కూడా రోగులు ఈ ఆసుపత్రికి వచ్చి అద్భుతమైన వైద్య చికిత్స పొంది ఆరోగ్యంగా ఇంటికి తిరిగి వస్తారు. గుండెఏ కాలేయంత్రి ఊపిరితిత్తులు మూత్రపిండాలు వంటి అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు చేయడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ




ఆసుపత్రికి అనుమతి మంజూరు చేశాయి. దీని ద్వారా ఈ ఆసుపత్రిలో అవయవ మార్పిడి బాగా జరుగుతోంది. ఈ ఆసుపత్రికి మరో మైలు రాయి ఏమిటంటే వేలాది కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలను విజయ వంతంగా నిర్వహించిన ఎల్ క్యాబ్" వైద్య బృందంతో పాటు డాక్టర్ జాయ్ వర్గీస్ డాక్టర్ వివేక్ విజ్ నేతృత్వంలోని సర్జన బృందం కాలేయ మార్పిడి, కాలేయ చికిత్సను అందించడానికి ఆసుపత్రిలో శిబిరం వేయనుంది. ఈ వైద్య బృందం ఒకే రోజులో నాలుగు కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించి రికార్డు సృష్టించడం గమనార్హం. వెల్లూరు నరువీ హాస్పిటల్ క్యాబ్" ఒక ఒప్పందంపై సంతకం చేశాయి. దీని కోసం ఎంఓయూపై నరువీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ జి.వి. సంపత్ " క్యాబ్"లో కాలేయ మార్పిడి సర్జన్ డాక్టర్ జాయ్ వర్గీస్ సంతకం చేశారు. కాలేయ చికిత్స కోసం వివిధ నగరాలకు వెళ్లే బదులు రోగులు ఈ ఆసుపత్రిలో అద్భుతమైన చికిత్స పొందేందుకు ఇది ఒక అవకాశం.నరువీ ఆసుపత్రిలో ప్రపంచ స్థాయి వైద్య పరికరాలతో లివర్ స్పెషలిస్ట్ యూనిట్ ప్రారంభించబడింది. దీనిని ఈరోజు ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ జి.వి. సంపత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైస్ చైర్మన్ అనిత సంపత్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ పాల్ హెన్రీం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శరవణన్ రామన్ జనరల్ మేనేజర్ నితిన్ సంపత్ పాల్గొన్నారు.

## రెస్కో చైర్మన్ కు, టిడిపి నాయకులకు ఘన సన్మానం

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం రెస్కో చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన ప్రతాప్ ను కుప్పం పట్టణం దలవాయి కొత్తపల్లిలో ఉన్న అగ్ని మారెమ్మ దేవాలయ ప్రాంగణంలో టిడిపి నాయకులను తెలుగు తమ్ముళ్లు ఘనంగా సన్మానించారు.ముందుగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, యూనిట్ ఇన్చార్జిలు డీకే పల్లి మణి,ఆధ్వర్యంలో రెస్కో చైర్మన్ ప్రతాప్, డైరెక్టర్ ఆర్ముగం, ఏఎంసి డైరెక్టర్ అస్మా ఇర్ఫాన్ లను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ముందుగా తమను నమ్మి పదవీ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేసారు.తమ ఎంపికకు సహకరించిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్ మునిరత్నంకు ధన్యవాదాలు తెలిపారు. తమను సన్మానించే అభినందనలు తెలిపిన టిడిపి కుటుంబ సభ్యుల అభిమానాన్ని ఎన్నటికీ మరిచిపోలేమని, పార్టీ అధినేత నమ్మకాన్ని కాపాడుకుంటూ, సాటి నాయకుల అభిమానాన్ని నిలుపుకునేలా తమ పదవీ బాధ్యతలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారామ్, కో ఇన్చార్జి తిరుమగళ్, టీఎన్ఎస్ఎఫ్ మునియప్ప, నభి, కో ఇంచార్జి వేలు, కౌన్సిలర్ జగదీష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, 9వ వార్డు మహిళా అధ్యక్షురాలు షహనాజ్, మాజీ ఎంపీటీసీ కృష్ణన్, నాయకులు అల్లాబకాష్, భాస్కర్, ఇర్ఫాన్, టికె సోమశేఖర్, కౌన్సిలర్ అభ్యర్థి నాగభూషణం, అస్లాం, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



## గురుదక్షిణామూర్తికి విశేష పూజలు



**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో వెలసిన గురుద క్షిణామూర్తి స్వామికి గురు వారం విశేష పూజలు నిర్వహించారు. దక్షిణామూర్తికి చందన, తైలాలు, క్షీరోధకా లతో అభిషేకాలు జరిపారు. అనంతరం విశేష పూమాలికలతో అలంకరణలు చేశారు. హారతులు ఇచ్చి నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## సంస్కృత వర్సిటీలో ఘనంగ హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జాతీయ సంస్కృత వర్సిటీలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ గురువారం ఘనంగా నిర్వహించారు. వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ దేశభక్తితో దేశ సంరక్షణలో యువత భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీన్లు ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్లా, ప్రొఫెసర్ దక్షణ మూర్తి శర్మ, సత్యనారాయణాచార్య, ప్రొఫెసర్ వెంకట్రావు, ప్రొఫెసర్ రంగనాథన్, అసిస్టెంట్ పీడీ సేతురామ్, ఎంఎంటీసీ డైరెక్టర్ మురళీధరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి నిదర్శనం గూడూరు గంధమహోత్సవం



**గూడూరు, మేజర్‌న్యూస్‌** పట్టణంలో వెలసి ఉన్న హజరత్‌ సయ్యద్‌ జాఫర్‌ మస్తాన్‌ ఔలియా గంధ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో మత గురువుల ప్రత్యేక ప్రార్థనలతో నిర్వహించారు. బుధవారం రాత్రి దర్గాను విద్యుద్దీప అలంకరణలు పూల అలంకరణలతో తమిళనాడు ఫకీర్ల జరబు విన్యాసములతో జరిగింది. ఈ గంధ మహోత్సవానికి గూడూరు పట్టణానికి చెందిన వారే కాకుండా తమిళనాడు తెలంగాణ నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. తెలుగు సినిమా నటుడు చలపతి రాజు దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. దర్గా వెల్ఫేర్‌ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు రియాజ్‌ అహ్మద్‌ సారధ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం గంధాన్ని దర్గా వద్దకు చేర్చి హజ్రత్‌ సమాధికి లేపనం చేశారు. అనంతరం దర్గా ఆవరణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ అధ్యక్షులు రియాజ్‌ అహ్మద్‌ మాట్లాడుతూ మత సామరస్యానికి నిదర్శనం గూడూరు గంధమహోత్సవం అని అన్నారు. దర్గా ముజావర్‌ మత గురువు మగ్దూమ్‌ అలీషా చిష్టి ఉల్‌ ఖాదరి రియాజ్‌ అహ్మద్‌, గౌరవ అధ్యక్షులు లయన్‌ షేక్‌ రియాజ్‌ అహ్మద్‌ల సూచనల మేరకు కమిటీ సభ్యుల పర్యవేక్షణలో భక్తుల నడుమ అత్యంత భక్తి శ్రద్ధలతో గంధ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షానవాజ్‌, సందాని బాషా, గోల్డెన్‌ గౌస్‌, షబ్బీర్‌, యస్దాని, సైదులు, దిల్దార్‌ అలీషా బాసిత్‌ తమిళనాడు, ఖమర్‌ అలీషా అంజద్‌, మజహర్‌ అలీషా అబ్దుల్లా, గౌస్‌ మస్తాన్‌ ఖాదరి, రహమాన్‌ అలీషా తిరుపతి, సలీం చిష్టి, గౌస్‌ అలీ షా చెన్నై ఫయాజ్‌, షాజహాన్‌, అహ్మద్‌ బాషా, ఇస్మాయిల్‌, రియాజ్‌ తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్‌ ఆధ్వర్యంలో బాలిరెడ్డిపాళెంలో ఉచిత క్యాన్సర్‌ స్క్రీనింగ్‌



**వాకాడు, మేజర్‌ న్యూస్‌** టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్‌) ఆధ్వర్యంలో గురువారం వాకాడు మండలంలోని బాలిరెడ్డిపాళెం సచివాలయం వద్ద ఉచిత మొబైల్‌ క్యాన్సర్‌ స్క్రీనింగ్‌ పరీక్షలు నిర్వహించారు. ముందుగా క్యాన్సర్‌ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై చిత్రపటాల ద్వారా అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్‌ బస్సుల ద్వారా క్యాన్సర్‌ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్‌ క్యాన్సర్‌ స్క్రీనింగ్‌ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్‌ బస్సుల్లో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్‌ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్‌ నిర్ధారణకు మామోగ్రామ్‌, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ నిర్ధారణ కోసం పాప్‌ స్మియర్‌ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్‌ స్క్రీనింగ్‌ పరీక్షలు చేయించుకున్నారు. స్విమ్స్‌ డైరెక్టర్‌ కమ్‌ వైస్‌ చాన్సలర్‌ డాక్టర్‌ ఆర్వీ కుమార్‌ ఆదేశాల మేరకు కమ్యూనిటీ మెడిసిన్‌ విభాగాధిపతి డాక్టర్‌ కె.నాగరాజ్‌, నోడల్‌ ఆఫీసర్లు డాక్టర్‌ టివిడి.ప్రత్యూష, డాక్టర్‌ ఎం.లలిత్‌ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో బాలిరెడ్డిపాళెం వైద్యాధికారి డాక్టర్‌ కమలశ్రీ, వరగలి వైద్యాధికారులు డాక్టర్‌ పాల్‌ జాన్సన్‌, డాక్టర్‌ ప్రసన్నరాణి, స్విమ్స్‌ మెడికల్‌ ఆఫీసర్లు డాక్టర్‌ హారిత, డాక్టర్‌ పద్మావతి, పంచాయతీ కార్యదర్శి రమేష్‌, స్థానిక నాయకులు డి.రమణారెడ్డి, కె.మనోహర్‌, కోటయ్య, ఎంపిహెచ్‌ఈవో ముజీబ్‌ అహ్మద్‌, సూపర్వైజర్‌ జయసూర్య, హెల్త్‌ అసిస్టెంట్లు ముత్యాలయ్య, ఐ.మస్తానయ్య, ఎంఎల్‌ హెచ్‌ పిలు హేమలత, ప్రతిమ, ఏఎన్‌ఎంలు ఝాన్సీ, అంకమ్మ, వసంతలక్ష్మి, ఆశాలు పాల్గొన్నారు.

## కారుకు కన్నంవేసి చోరీ 40 గ్రాములు బంగారు అపహరణ

**తిరుమల, మేజర్‌ న్యూస్‌** తిరుమల నారాయణగిరి సమీపంలో భక్తులు పార్కు చేసిన కారుకు కన్నం వేసి చోరీకి పాల్పడిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. తిరుమల టూ టౌన్‌ సిఐ శ్రీరాముడు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. తమిళనాడుకు చెందిన నిత్యానంద వేలు కుటుంబ సమేతంగా శ్రీవారి దర్శనార్థం బుధవారం రాత్రి తిరుమలకు చేరుకొని నారాయణగిరి అతిథి గృహం సమీపంలో టిఎన్‌ 83 ఎఫ్‌ 4361 కారును పార్కు చేసి దర్శనానికి వెళ్లారు. దర్శనానంతరం గురువారం ఉదయం కారు వద్దకు చేరుకొని పరిశీలించగా అర్ధం పగలగొట్టి నగలు చోరీకి గురైనట్లు గుర్తించారు. దీంతో బాధితుడు వెంటనే సమీపంలోని పోలీస్‌ స్టేషన్‌ కి వెళ్లి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై తక్షణం స్పందించిన టూ టౌన్‌ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చోరీకి గురైన కారును పరిశీలించారు. అద్దం పగలగొట్టి నగలు అపహరణకు గురైనట్లు నిర్ధారించారు. 40 గ్రాములు బంగారు వెండి ఆభరణాలు చోరీ జరిగినట్లు బాధితుడు ఫిర్యాదు మేరకు టూ టౌన్‌ సీఐ శ్రీరాముడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఊనుగుంటపాలెం సొసైటీ అధ్యక్షుడిగా నల్లపరెడ్డి జగన్మోహన్‌ రెడ్డి

**కోట, మేజర్‌ న్యూస్‌** కోట మండలం ఊనుగుంటపాలెం సొసైటీ అధ్యక్షుడిగా నల్లపరెడ్డి జగన్మోహన్‌ రెడ్డి గురువారం సాయంత్రం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సొసైటీ కి అధ్యక్షుడిగా జగన్మోహన్‌ రెడ్డి ఏడోసారి నియమింపబడటం విశేషం. కార్యక్రమంలో టిడిపి సీనియర్‌ నాయకులు నల్లపరెడ్డి వినోద్‌ రెడ్డి, చిల్లకూరు దశరథ రామిరెడ్డి, తిన్నెలపూడి సొసైటీ అధ్యక్షుడు పలగాటి భాస్కర్‌ రెడ్డి, సిద్ధవరం సొసైటీ అధ్యక్షుడు పొదర్తి కోటా రెడ్డి, టిడిపి నాయకులు, సొసైటీ కార్యాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.





## క్యాన్సర్‌పై అవగాహన కల్పించడమే లక్ష్యం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్‌** క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్‌) ఆధ్వర్యంలో శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వరగలి పిహెచ్‌సి వైద్యాధికారి ప్రసన్నరాణి తెలిపారు. గురువారం చిల్లకూరు మండలంలోని వరగలి పిహెచ్‌సిలలో ఉచిత మొబైల్‌ క్యాన్సర్‌ స్క్రీనింగ్‌ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్‌ ప్రసన్నరాణి మాట్లాడుతూ క్యాన్సర్‌పై ఆందోళన అవసరం లేదని మొదటి దశలోనే గుర్తించి తగిన వైద్యం చేయించుకుంటే నివారణ సాధ్యమవుతుందన్నారు. ప్రజల్లో ఈ వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించేందుకు ఈ పింక్‌ బస్‌ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ సందర్భంగా క్యాన్సర్‌ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై చిత్రపటాల ద్వారా అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో జిల్లాలో రెండు పింక్‌ బస్సుల ద్వారా క్యాన్సర్‌ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్‌ క్యాన్సర్‌ స్క్రీనింగ్‌ పరీక్షలు వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్‌ బస్సుల్లో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్‌ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్‌ నిర్ధారణకు మామోగ్రామ్‌, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్‌ నిర్ధారణ కోసం పాప్‌ స్మియర్‌ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ శిబిరంలో చింతవరం పిహెచ్‌సి వైద్యులు పాలజాన్సన్‌, స్విమ్స్‌ వైద్యాధికారి పద్మావతి, వైద్య సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్‌ స్క్రీనింగ్‌ పరీక్షలు చేయించుకున్నారు

# ఎన్‌.బి. కే.ఆర్‌. ఐ.ఎస్‌.టి. లో వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు



**కోట, మేజర్‌ న్యూస్‌** కోట మండలం విద్యానగర్‌ లోని ఎన్‌.బి.కే.ఆర్‌.ఐ.ఎస్‌.టి. ఇంజనీరింగ్‌ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకోలలో భాగంగా కళాశాల ఇన్స్టిట్యూషన్స్‌ ఇన్నోవేషన్‌ కౌన్సిల్‌ ఆధ్వర్యం "యువ శక్తి అంకుర పరిశ్రమ నైపుణ్యం: తదుపరి తరం భారతీయ ఆవిష్కర్తలకు స్ఫూర్తిదాయకం" అనే అంశం పై వ్యాసరచన మరియు "నవ భారత నిర్మాణం: ఆవిష్కరణ 1947 వాగ్దా నాన్ని ఎలా నెరవేర్చుతుంది" అనే అంశం పై వక్తృత్వ పోటీలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలతో పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్‌ డాక్టర్‌ వి. విజయ కుమార్‌ రెడ్డి ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. కళాశాల సంచాలకులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం తర్వాత ఇన్నోవేషన్స్‌ మరియు అంకుర పరిశ్రమలు దేశ పురోగతికి పునాది రాళ్ళు అని తెలియజేసారు. ఈ పురోగతిలో విద్యార్థులు భాగస్వాములు అవ్వడానికి ప్రభుత్వం తరపున మంచి అవకాశాలు కూడా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమములో ఐ.ఐ.సి. ఇంచార్జ్‌ డాక్టర్‌ పి. నంద కుమార్‌ మాట్లాడుతూ సృజనత్మకతో అంకుర పరిశ్రమలు స్థాపించాలని విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఐ.ఐ.సి. ఇంచార్జ్‌, ఐ.ఐ.సి. కార్యనిర్వాహకులు కే. పెంచలయ్య, కే. జగన్మోహన్‌ రెడ్డి, అన్ని విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వార్‌-2 విడుదల సందర్భంగా కుప్పం ఫ్యాన్స్‌ ఆధ్వర్యంలో సంబరాలు



**కుప్పం,మేజర్‌ న్యూస్‌** ఎన్టీఆర్‌, హృతిక్‌ రోషన్‌ నటించిన భారీ యాక్షన్‌ థ్రిల్లర్‌ వార్‌2 ఆగస్టు 14 గురువారం వరల్డ్‌ వైడ్‌ గా విడుదల అయ్యింది. ఈ సందర్భం గా కుప్పం పట్టణంలోని బిసిఎన్‌ లక్ష్మి థియేటర్‌ వద్ద కుప్పం నందమూరి తారక్‌ ఫ్యాన్స్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. నింగికి ఎగిరే టపాసులు పేల్చి జై ఎన్టీఆర్‌,జై ఎన్టీఆర్‌ అంటూ నినాదాలతో ఆనందోత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం భారీ కేక్‌ కట్‌ చేసి నందమూరి అభిమానులు సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్‌ అధ్యక్షులు శివ రాయల్‌ అభిమానులు ఎత్తిన కాలర్‌ దించ కుండా ప్రతి సినిమాలో నందమూరి తారక రామారావు అద్భుతమైన నటనను ప్రదర్శిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఆయన నటనకు జేజేలు పలుకుతున్నారు అన్నారు. ఎవరైనా సరే ఎన్టీఆర్‌ నటనకు ఫిదా అవ్వాల్సిందే అన్నారు. వరుసగా సూపర్‌ హిట్‌ లతో. సంచలనం సృష్టిస్తున్న ఎన్టీఆర్‌. కెరియర్లో. అతిపెద్ద సూపర్‌ డూపర్‌ హిట్‌ సినిమాగా వార్‌ 2 ఆవిర్భవించబోతోంది అన్నారు. హృతిక్‌ రోషన్‌ లాంటి సూపర్‌ స్టార్‌ తో స్క్రీన్‌ షేర్‌ చేసుకోవడంతో, బాక్సాఫీస్‌ ను షేక్‌ చేస్తుందని తెలియజేశారు. ఆయన చూపిన సేవా మార్గంలోనే మేము అందరం నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్‌ సభ్యులు సంతోష్‌, లీలా వినోద్‌, మణి, మురళి,సుబ్బు, వేడి, చిన్నా, బాలాజీ, వడివేలు, రమేష్‌ , ఈశ్వర్‌, వెంకీ, కిరణ్‌, మరియు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.



# సంచార జాతులకు దుకాణాల ఏర్పాటుకు కమిషనర్ చర్యలు

**-పనులను అడ్డుకున్న సిఐటియు నాయకులు చదరగొట్టిన పోలీసులు**

**- షెడ్లు ఏర్పాటులో గందరగోళం నెలకొన్న వైనం**

**- స్టేషన్ కు తరలించిన పోలీసులు**



**నాయుడుపేట, మేజర్ న్యూస్** నాయుడుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో సంచార జాతుల వారికి దుకాణాలు నిర్మించేందుకు బుధవారం మున్సిపల్ అధికారులు సన్నద్ధమైయ్యారు. నక్కలోళ్లకు సంబంధించి 12 కుటుంబాలకు ఈ ప్రాంతంలో దుకాణాలు నిర్మించేందుకు ప్లాన్‌లు వేసి పనులు చేసేందుకు సన్నద్ధమైయ్యారు. అయితే మినీట్రక్ వాహన దారులు సీఐటీయు నాయకులతో కలిసి ఆ పనులను అడ్డుకున్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో షెడ్లు ఏర్పాటు చేసేందుకు మార్కింగ్ చేస్తున్న క్రమంలో మినీ వ్యాన్ డ్రైవర్లు అడ్డుకుని సీఐటీయూ నాయకులతో కలిసి వ్యాన్లు అడ్డుపెట్టి నిరసన తెలియజేయడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు దుకాణాలు నిర్మించేందుకు వేసిన స్థలంలో మినీ ట్రక్‌లను నిలిపి బైఠాయించి ఆందోళనకు దిగారు. ఇక్కడ దుకాణాలు నిర్మిస్తే తమ వాహనాలు పెట్టుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. సమాచారం అందుకున్న సీఐ బాబితో పాటు మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లాలు సంఘటన స్థలానికి చేరుకుని ఈ విషయమై మినీట్రక్ వాహన దారులతో మాట్లాడి వాహనాలు నిలుపుకునేందుకు ప్రత్యామ్నయ స్థలం ఏర్పాటు చేస్తామని వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అప్పటికీ వారు వినక పోవడంతో సీఐటీయు నాయకులతో పాటు మినీట్రక్ వాహనదారులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సీఐ బాబి, మున్సిపల్ కమిషనర్ షేక్. ఫజులుల్లా వాహన దారులతో మాట్లాడి వాహనాలను అక్కడి నుంచి తీసివేసే విధంగా చర్చలు జరిపి పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు చేపట్టారు.

**రూ 5 లక్షలతో షెడ్లు ఏర్పాటు : కమిషనర్ షేక్ ఫజులుల్లా**

పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న డివైడర్లపై నక్కల జాతుల వారు దుకాణాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంబేద్కర్ భవనంకు ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో 13 షెడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. కలెక్టర్ నిధుల ద్వారా సుమారు 5 లక్షల రూపాయలతో నక్కల జాతుల వారికి ఈ షెడ్లు నిర్మిస్తున్నట్లు కమిషనర్ షేక్ ఫజులుల్లా తెలిపారు.

## జిల్లా ప్రజలకు స్వతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు

**- మాజీ ఎమ్మెల్యే ఎస్సి వి నాయుడు**



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** రేపటి జిల్లా ప్రజలకు శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు ఎస్సి వి నాయుడు, ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి, తిరుపతి, సత్యవేడు, వెంకటగిరి, సూళ్లూరుపేట, నియోజకవర్గాలు, అధికారులకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, ప్రజలకు స్వతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.



**ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం అధికారులకు, ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆత్మ విశ్వాసంతో మహిళలు రక్షించుకోవాలి

**నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు**

**నాయుడుపేట,మేజర్ న్యూస్** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండడంతోపాటు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని, చట్టాలను పాటించడం ద్వారా సమాజంలో సురక్షితంగా, శాంతియుతంగా జీవించవచ్చునినాయుడుపేట డీఎస్పీ చెంచు బాబ విద్యార్థులకు తెలియజేశారు. గురువారం నాయుడుపేట పట్టణంలోని సాంఘిక సంక్షేమ మహిళా వసతి గృహంలో స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థినులకు వారం రోజుల పాటు ఉచిత మార్షల్ ఆర్ట్స్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చట్టాలను అర్థం చేసుకోవడం వలన వారి హక్కులను కాపాడుకోవడమే కాకుండా, ఇతరుల హక్కులను కూడా గౌరవించడం నేర్చుకుంటారని, భవిష్యత్తులో ఎదిగే విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మ విశ్వాసంతో మహిళలు రక్షించుకోవాలని ప్రతి ఒక్క మహిళ మొబైల్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందగలరని మహిళలకు ఆత్మరక్షణ, క్రమశిక్షణ చాలా ముఖ్యమని డీఎస్పీ చెంచు బాబు విద్యార్థులకు తెలియజేశారు. మహిళా రక్షణకై ఉన్నటువంటి టోల్ ఫ్రీ నెంబర్లు, మొబైల్ యాప్స్ పైన ప్రతి ఒక్కరికీ అవగాహన వుండడం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమం లో నాయుడుపేట అర్బన్ సీఐ బాబి, నాయుడుపేట అర్బన్ ఎస్ఐ ఆదిలక్ష్మి, ఎ ఎస్ డబ్ల్యూ ఓ లక్ష్మీరాజ్యం, వార్డెన్ లు బాలికలు తదితరులు పాల్గొన్నారు.





## ట్రాక్టర్ బోల్తా వ్యక్తి మృతి!

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** చౌడేపల్లి మండలం చారల పంచాయతీ చారాల గ్రామానికి చెందిన బాలసుబ్రమణ్యం కుమారుడు రవితేజ(25) గురువారం గ్రామ సమీపంలో పంట పొలాల్లో ట్రాక్టర్ దున్నుతుండగా అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తాపడి తలకు తీవ్రమైన గాయం కావడంతో గమనించిన స్థానికులు హుటాహుటిన పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిర్వహి స్తుండగా రవితేజ మృతి చెందాడు.

## జిల్లాలో నీటినిర్వహణకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నాం

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** జిలాల్లో నీటి నిర్వహణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి తెలియజేసారు. నీటి నిర్వహణ, భూగర్భ జలాల పెంపు, నీటి సంరక్షణ, తదితర అంశాలపై రాష్ట్రం లోని జిల్లా కలెక్టర్లు, సాగునీటి సంఘాల, ప్రాజెక్ట్ సంఘాల ప్రతినిధులు, జలవనరుల శాఖ అధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ నీటి నిర్వహణలో మన రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నదని, నీటి సంరక్షణలో ఉత్తమమైన మొదటి 10 జిల్లాలలో ఆంధ్రప్రదేశ లోని 6 జిల్లాలు ఉన్నాయని, ఇది నీటి సంరక్షణకు మనం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని, మన రాష్ట్రానికి గర్వకారణమన్నారు. ఇదే స్ఫూర్తితో దేశంలో రాష్ట్రంలో కరువు సమస్యలు తలెత్తకుండా సమర్ధవంతమైన నీటి నిర్వహణ చేపట్టాల్సిన బాధ్యత సాగునీటి సంఘాల ప్రతినిధులు, జిల్లా యంత్రాంగాలదేనని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలో సాగు, త్రాగు, పారిశ్రామిక అవసరాలకు ఎటువంటి నీటి కొరత లేకుండా తగువిధంగా .చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం జల్ సంచాయత బాగీధారి కార్యక్రమం కింద నీటి సంరక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాలువలు, చెరువులలో పూడికతీత, బలహీనంగా ఉన్న కాలువల, చెరువుల గట్లను పటిష్ఠపరచడం, అన్ని చెరువులు, రిజర్వాయర్లలో పూర్తి స్థాయిలో నీటి నిల్వలు చేయడం, తదితర చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో నీటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు గురించి ముఖ్యమంత్రి కి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలియజేస్తూ జిల్లాలో భూగర్భ జలాల స్థాయికి పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అదేవిధంగా నీటి సంరక్షణ చర్యలలో భాగంగా ఫామ్ పాండ్స్ నిర్మిస్తున్నామని, చెరువులు, రిజర్వాయర్లలో పూర్థిస్థాయిలో నీరు నిల్వలకు చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి కి వివరించారు.

# జిల్లా అధికారులు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలి : జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లా అధికారులు తిరుపతి జిల్లా అబివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పురోగతి సాధించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఇన్చార్జ్ జోనల్ ఆఫీసర్ ఎం.టి కృష్ణ బాబు తెలిపారు.గురువారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా సమగ్ర అభివృద్ధికి సంబంధించిన వివిధ శాఖల ద్వారా అమలవుతున్న ప్రభుత్వ పథకాల అమలుపై రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జోనల్ ఇంచార్జ్ అధికారి ఎం టి కృష్ణ బాబు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్, మున్సిపల్ కమిషనర్ మౌర్య, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి , డి ఆర్ ఓ నరసింహులు తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ.. విన్నూత్న ఆలోచన దిశగా జిల్లా అధికారులు తిరుపతి జిల్లా అబివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పురోగతి సాధించాలని అన్నారు. మునుపటి సమావేశంలో శాఖల వారిగా లక్ష్యాలను నిర్దేహించడం జరిగిందని, కేటాయించిన లక్ష్యాలను ఎంతమేరకు పూర్తి చేసారో, ఇంకా పూర్తి కాకపోతే వాటికి గల కారణాలను తెలుపాలని, తమ వైపునుండి కాని ప్రభుత్వం నుండి కాని లక్ష్యాలను చేరుకోవడానికి సహాయ సహకారాలు కావాలంటే తెలుపాలని వివిధ శాఖ ల అధికారులను అడిగి తెలుసు కొన్నారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, పి 4 వంటి ప్రాథమిక ప్రభుత్వ కార్యక్రమాలు జిల్లాలో అమలవుతున్న తీరుపై రాష్ట్ర ప్రభుత్వం ర్యాంకింగ్ చూస్తుందని ప్రధానంగా జిల్లా అధికారులు పురోగతి సాధించాలని అన్నారు. (ఫార్మ్ మెకనైజేషన్) వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా, రైతులు తక్కువ సమయంలో ఎక్కువ భూమిని సాగు చేయగలరు, తద్వారా పంట దిగుబడి పెరుగుతుంది అని ఆ దిశలో సంబంధిత అధికారులు కృషి చేయాలి అని అన్నారు. %హ్రస్త్రతీఅ్‌వఎష్ట్ర% అనే అధునాతన సాంకేతికను ఉపయోగించి పంట దిగుబడి లో అధునాతన పద్ధతులను పాటిస్తూ పంట దిగుబడులను పెంచుకోవాలన్నారు. సోలార్ ప్రాజెక్టుకు సంబంధించి ఎస్.సి, ఎస్.టి వారు లబ్ధి పొందేలా చూడాలని తెలిపారు.




**జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...** రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ చీఫ్ సెక్రటరీ వారు ఇచ్చిన సలహాలను తప్పకుండా పాటిస్తు, ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేలా జిల్లా యంత్రాంగం అహర్నిశలు కృషి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా అధికారులు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని. అనుకున్న సమయంలోపు లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి మూడో నెలలకు ఒకసారి లక్ష్యాలను నిర్దేశించికొని వాటిని చేరుకునేలా జిల్లా అధికారులు పని చేయాలని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం సంబంధించి రైతులందరికీ వారి ఖాతాలో నగదు జమ చేయడం జరిగిందని మిగిలిన వారికి కూడా త్వరలోనే జమ చేయడం జరుగుతుందని, జిల్లాలో 80 శాత సబ్బిడి పై డ్రోన్ అందించామని, వినియోగం పై రైతులందరికీ అవగాహన కల్పిస్తున్నామని ఇన్చార్జి జోనల్ ఆఫీసర్ కి తెలిపారు. %ూవీణూ% విధానం సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తుందని, రసాయన ఎరువులు మరియు పురుగుమందుల వాడకాన్ని తగ్గిస్తుందనీ అన్నారు.ఈ విత్తనాలు ను రైతులు వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు. ఉద్యాన శాఖ ద్వారా మామిడితో పాటు ఇతర అంతర పంటలను వేసుకొనేలా లక్ష్యంగా ఉన్నామని అన్నారు.